TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక





బుధవారం ఫిబ్రవరి 18, 2026 | సంపుటి :01 | సంచిక :31 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


## విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



2లో

## ఏప్రిల్‌లో బెంగాల్, తమిళనాడు ఎన్నికలు..!




2లో

## కమల్‌హాసన్ 'ఎంఎన్ఎం' పార్టీకి టార్చ్‌లైట్ గుర్తు



2లో

# కుర్చీ పై కన్ను...

- ఓటర్ల ను... నమ్మించి...
- అపహాస్యం చేసిన పార్టీలు!
- అధికారం కోసం అధర్మ పొత్తులు...
- హంగ్ మున్సిపాలిటీల లో...
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటా పోటీ ..!
- మెజారిటీ పురపాలికల్లో హస్తం పాగా





**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్ :**
అధికారం కోసం ఎన్ని అడ్డంకులనైనా తొక్కుతాం... మాకు ధర్మంతో పనిలేదు కుర్చీ కోసం ఎన్ని అడ్డదారులైన తొక్కుతాం చట్టాలతో సంబంధం లేదు విలువలు అది ఎక్కడ ఉన్నాయి అన్న రీతిలో పార్టీల తీరు తయారయింది. ఒకప్పుడు విలువలతో కూడుకున్న రాజకీయాలు చూశాం కానీ ఆ విలువలు రోజురోజుకు పూర్తిగా సన్నగిల్లి పోతున్నాయి. అధికారం కోసం ఏమైనా చేస్తాం అన్న రీతిలో పార్టీలు ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ముక్కున వేలు వేసుకునే పరిస్థితి దాపరిస్తుంది.... మున్సి పోల్స్లో ప్రజాతీర్పును అవహాస్యం వేస్తూ... పొలిటికల్ పార్టీలు అధికారమే సడిపాయి. గెలిచింది ఒక పార్టీ అయితే... గెలిచింది వేరే గుర్తు అయితే... చివరకు చేరింది మాత్రం అధికారం గూటికే! ఫలితాలు వెలువడి నప్పటి నుంచే ఈ తంకు మొదలైంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకుండా... హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలలో మేయర్, చైర్మన్ పదవులను సొంతం చేసుకోవడానికి సామదాన భేద దండోపాయాలను ఉపయోగించిన పరిస్థితి చూసి... ప్రజా స్వామ్యం చిన్నబోతోంది. తాయిలాలు, ప్రలోభాలవైపు మళ్లించుకొని తను రాజకీయ దర్పాన్ని ప్రదర్శిం వారు కేవలం అధికార పక్షమే కాదు... అన్ని పార్టీలు దాదాపు ఇదే ప్రయత్నం చేశాయి. కాకపోతే.. సహజంగానే ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ కొంచెం ఎక్కువ చేసింది... ఎక్కువ లాభపడింది! ఎన్నికలు జరిగిన ఏడు నగరపాలి భారత రాష్ట్ర సమితి చలో... కాంగ్రెస్ పార్టీ గణనీయమైన ఫలితాలే సాధించింది. నల్గొండ, రామగుండం, మంచి ర్యాలలో గ్రాండ్ విక్టరీ దక్కగా.. దక్కగా.... మహబూబ్ నగర్లో మేజిక్ ఫిగేర్కు కాస్త వెనకబడింది. అయితే వికొత్తగూడెంలో సీపీఐకి సమంగా సీట్లు గెల్చుకున్నా.. నిజామాబాద్, కరీంనగర్లో తడబడింది. కానీ సీపీఐ, మజ్లిస్ పార్టీలకో సఖ్యత కారణంగా... స్వతంత్రులకు మరో ప్రత్యాన్నా యం లేని కారణంగా... పాలమూరు, కొత్తగూడెం, నిజామాబాద్లోనూ అధికార పక్షం మాటే చెల్లుబాటు అయ్యింది. ఇక కరీంనగర్లోనే చీ వచ్చింది. ఇక్కడ అత్యధిక డివిజన్లు గెల్చుతున్న బీజేపీకి... స్వతంత్రులు, ఎక్స్ ఆఫీకి సభ్యుల మద్దతు కారణంగా మేయర్ సీటు కనబడనిదే అన్నది ఖాయమైంది. కానీ మంత్రులు రంగంలోకి దిగి.. బీజేపీకి వెమటలు పట్టించారు నినిమరోవైపు మొత్తం 116 పురపాలికల్లో ఎన్నికలు జరగ్గా... దారాపు మూడో వంత స్థానాలలో ప్రజలు ఏ పార్టీని పూర్తిగా గెలిపించలేదు. ఫలితంగా వంగ్ పరిస్థితి అనివార్యమైంది. దీంతో వార్టీలకు అతీతంగా... అధికారమే ఏకైక లక్ష్యంగా... అన్ని పార్టీలు... తమకు కావాల్సిన వారిని రన్ రను చేసేందుకు అన్ని కట్టుబాట్లు దాటేశాయి. శని, అదివారాల్లో... జోముగా క్యాంపులు, ఒక చోటు.. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తీ.. మరో చోట బీఆర్ఎస్ కాంగ్రెస్ నెట్టపట్టాలి? బీజేపీ-కాంగ్రెస్ కూడా లోపాయకారీగా మద్దతిచ్చుకొని గులాబీ పార్టీని అధికారానికి దూరంపెట్టాయనీ ప్రచారం జరిగింది. ఇక సోమవారం నిర్ణాయక రోజున... తొర్రూర్, వరిగి లాంటి చోట్ల కాంగ్రెస్. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు బాహాబాహీద్ దిగారు. ఎలాగైనా 90 శాతం మనవే కావాలని అధికారం పక్షు... పాతిక మున్సిపాలిటీలు లాలన్న పట్టుదలతో బీఆర్ఎస్లు అమీతుమీ తేల్చు కోవడానికి నిద్ధమవ్వడంతో... మున్సిపాలిటీల రాజకీయం ఎక్కు చేసింది.

# డియర్ ఫ్రెండ్..

## ముంబయిలో కలుద్దాం:

### మెక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం



- సాదర స్వాగతం: మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన మెక్రాన్‌కు ప్రధాని మోదీ ఎక్స్ (ట్విటర్) వేదికగా "డియర్ ఫ్రెండ్" అని సంబోధిస్తూ ఘనస్వాగతం పలికారు.
- ముంబయి రాక: సోమవారం రాత్రి ముంబయి చేరుకున్న మెక్రాన్‌కు మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, సీఎం దేవేంద్ర ఫడణవీస్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు.
- చారిత్రక రక్షణ ఒప్పందం: ఈ పర్యటనలో రూ. 3.25 లక్షల కోట్ల విలువైన 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుపై ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఇది ఖరారైతే దేశ చరిత్రలోనే అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలుస్తుంది.

2లో

## చంద్రబాబు విజన్‌కు ప్రపంచ గుర్తింపు

- ముఖ్యమంత్రి పాలనపై బిల్ గేట్స్ ప్రశంసలు
- రియల్ టైమ్ గవర్నెన్స్‌పై అంతర్జాతీయ ఆసక్తి
- డిజిటల్ విప్లవంలో చంద్రబాబుది కీలక పాత్ర
- స్వర్ణాంధ్ర-2047కు గేట్స్ ఫౌండేషన్ మద్దతు



2లో

### తెలంగాణ కొత్త సీఎస్‌గా

## జయేష్ రంజన్ !?



**బరతీయ వెలుగు హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర యంత్రాంగంలో అత్యంత కీలకమైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి జయేష్ రంజన్‌కు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ కాలం ఈ ఏడాది మార్చి 31తో ముగియనుంది. వాస్తవానికి ఆయన గతేడాది ఆగస్టులోనే రిటైర్ కావాల్సి ఉన్నప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం ఏడు నెలల పొడిగింపు ఇచ్చింది. ఇప్పుడు ఆ గడువు ముగుస్తుండటంతో, తదుపరి సీఎస్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి జయేష్ రంజన్ పేరు దాదాపు ఖరారైనట్లు సచివాలయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

**కేటీఆర్ కారణంగా కేసులో ఇరుక్కున్న అర్వింద్ కుమార్**

సీనియారిటీ పరంగా చూస్తే జయేష్ రంజన్ కంటే ముందు అర్వింద్ కుమార్ వంటి అధికారులు ఉన్నప్పటికీ, ఆయన చుట్టూ ముసురుకున్న వివాదాలు ఆయన అవకాశాలను దెబ్బతీశాయి. ముఖ్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్ములా-ఈ రేసు నిర్వహణ కోసం సుమారు రూ.55 కోట్ల రూపాయలను నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీకి తరలించారనే ఆరోపణలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కేటీఆర్ నోటి మాట ద్వారా డబ్బులు ట్రాన్స్ ఫర్ చేశారు. కానీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. దాంతో ఆ కేసు మెడకు చుట్టుకుంది. ఈ కేసులో ఆయనపై ప్రాసిక్యూషన్‌కు కేంద్ర ప్రభుత్వం తాజాగా అనుమతి ఇవ్వడం, ఏసీబీ చార్జిషీట్ దాఖలుకు సిద్ధమవ్వడంతో ఆయన పేరు పరిశీలించడం సాధ్యం కాదు.

**కాంగ్రెస్ ప్రభుత్వంతో అలసిపోయిన జయేష్ రంజన్**

జయేష్ రంజన్ బీఆర్ఎస్ హయాంలో పదేళ్లుగా ఐటీ, పరిశ్రమల శాఖల్లో కీలక పాత్ర పోషించి బీఆర్ఎస్ అధినేతలకు సన్నిహితంగా ఉన్నారనే పేరున్నప్పటికీ, రేవంత్ రెడ్డి సర్కారులోనూ అంతే వేగంగా కలిసిపోయారు. ప్రస్తుతం పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతలతో పాటు జీహెచ్ఎంసీ విభజన వంటి కీలక అంశాలను పర్యవేక్షిస్తూ ప్రభుత్వానికి నమ్మకస్తుడైన అధికారిగా మారారు. ఆయనకున్న క్లీన్ ఇమేజ్, పాలనాపరమైన అనుభవం, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి వద్ద సంపాదించిన విశ్వాసం ఆయనను సీఎస్ రేసులో అందరికంటే ముందు నిలబెట్టాయి.

**వివాదాలు లేని అధికారి జయేష్**

1992 బ్యాచ్‌కు చెందిన జయేష్ రంజన్, ఐఐఎం కలకత్తా పూర్వ విద్యార్థి కావడమే కాకుండా సివిల్ సర్వీసెస్ టాపర్‌గా కూడా గుర్తింపు పొందారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడంలోనూ, ఐటీ రంగాన్ని పరుగులు పెట్టించడంలోనూ ఆయనది కీలక పాత్ర. వివాదరహితుడైన అధికారిగా పేరుండటం, పాలనలో కొనసాగింపు ఉండాలని ప్రభుత్వం భావిస్తుండటంతో, మార్చి నెలాఖరులో ఆయనకు బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## శివుడికి ప్రసాదంగా డ్రగ్స్.. సీపీ సజ్జనార్ పోస్టుతో పోలీసుల యాక్షన్



హైదరాబాద్: మహా శివరాత్రి రోజున దేవుడికి మాదకద్రవ్యాలు చూపిస్తూ కొందరు రీల్స్ చేయడంపై హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ వ్యవహారంపై వెంటనే స్పందించిన చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఫలక్‌నుమా జంగమ్మెట్‌కు చెందిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు.

2లో

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు



**మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు సీఎం కప్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న రెండో విడత సీఎం కప్ 2025 -26 కు సాంకేతిక హంగులు సమకూర్చి క్రీడాకారులకు ఇష్టమైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్లో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండో విడత సిఎం కప్ ఆప్‌ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఎండి డాక్టర్ సోని బాలాదేవి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ క్రీడా రంగానికి పెద్ద పీట వేసే లక్ష్యంతో మట్టిలో మాణిక్యాలను గుర్తించే విధంగా తెలంగాణ క్రీడా శాఖ సీఎం కప్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

2లో

# సంపాదకీయం

## సర్దుకుపోవటమే మనకు శాపమా!?

కష్టకాలం అందరికీ ఉంటుంది. ఇష్టకాలమే ఉండాలని అందరమూ కోరుకుంటాం. నిజజీవితంలో అది సాధ్యంకాదు. ఇష్టకాలంలో కంటే కష్టకాలంలోనే వ్యక్తికైనా దేశానికైనా భవిష్యత్తును కొత్తదారుల్లో నడిపే అవకాశాలు వస్తాయి. వాటిని అందిపుచ్చుకోవటంతోనే నాయకత్వపటిమ వెల్లడవుతుంది. సమాజంలోని పైవర్గాల నిజస్వభావమూ అర్థమవుతుంది.మనం మోయలేని రీతిలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన వాణిజ్య సుంకాలు ఇటీవల ఎన్నడూ చూడని కష్టకాలాన్ని సృష్టించాయి. ఎక్కువ సంఖ్యలో శ్రామికులకు ఉపాధినిచ్చే అనేక రంగాలు అధిక సుంకాలతో సతమతమైపోయాయి. సుంకాల వ్యవహారాల్లో ఏర్పడిన విపత్కర పరిస్థితి ఎటు దారితీస్తోందోనన్న ఆందోళన అధికమైపోయింది. ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు, డిజిటల్ టెక్నాలజీలు, ఫార్మా, ఐటీరంగాలు, సైనికసహకారాలు, ఎగుమతులు మాత్రమేగాక ఇంకా అనేక విషయాల్లో అమెరికాపై ఆధారపడటం మూడున్నర దశాబ్దాల్లో మనకు విపరీతంగా పెరిగిపోయింది. మన దేశం అమెరికాకు డిజిటల్ కాలనీగా మారిపోతోందన్న వ్యాఖ్యలు ఈ మధ్య ఎక్కువవుతున్నాయి. ట్రంప్ యంత్రాంగం సృష్టించిన అనిశ్చితి, భారత్‌ను ఉద్దేశించి పలికిన చిన్నబుచ్చే మాటలు మనం అనుసరిస్తున్న విధానాలపై ఎన్నో ప్రశ్నలను లేవనెత్తాయి. ఈలోగా భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందం తెరమీదకు వచ్చింది. పాత ప్రశ్నలు చల్లారకముందే కొత్త ప్రశ్నలు తలెత్తాయి. వీటికి జవాబులివ్వలేక ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఎవరి దగ్గర నుంచి ఏది కొనాలి? దిగుమతులపై పన్నులెంత ఉండాలి? ఏ వస్తువులను దేశంలోకి అనుమతించాలి? అన్నవి ఒక దేశానికుండే స్వయంనిర్ణయాత్మక అధికారాలుగా, సార్వభౌమిక హక్కులుగా భావిస్తాం. వీటికి భంగం కలిగించే రీతిలో అమెరికా--భారత్ వాణిజ్య ఒప్పందం ఉండబోతోందన్న విమర్శలను ఒకపట్టాన కొట్టేయలేని పరిస్థితే కనపడుతోంది. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్ అంగీకరించిన షరతులు ఇవేనంటూ ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో ప్రకటించిన తర్వాత ఉపశమనంలేని ఉక్కపోత వాతావరణం నెలకొంది.ఒప్పందంలోని ఇబ్బందికర షరతుల నుంచే ఈ ఉక్కపోత వస్తోందని స్పష్టమవుతున్నా అది తాత్కాలికమేననీ, త్వరలో అంతా సర్దుకుపోతుందనీ, జరిగిందంతా మంచేననీ సమాధానపడటానికే ఎక్కువ ఆస్కారం ఉంది. దీనికి మూలం పాలకపార్టీ ఎప్పటి నుంచో నమ్మే భావాల్లో కూడా ఉంది. అన్ని కీలక నిర్ణయాలనూ ప్రభావితం చేస్తోన్న 10శాతం పైస్థాయి తరగతి ప్రజల మనస్తత్వం కూడా దానికి కారణమవుతోంది.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అమెరికా అనుకూలతను ప్రదర్శించే రాజకీయపార్టీలు చాలా తక్కువగా ఉండేవి. వాటిల్లో ప్రధానమైంది జనసంఘ్ పార్టీ. ఈనాటి బీజేపీకి మాతృసంస్థ అయిన జనసంఘ్ అమెరికా అనుకూలతనే ఎక్కువగా ప్రదర్శించేది. ఆ దేశం అనుసరించే స్వేచ్ఛావాణిజ్య విధానాల్లాంటివే దేశంలో అమలుచేయాలని డిమాండు చేసేది. సామ్యవాద ఆదర్శాలనూ, విధానాలనూ విదేశీ సిద్ధాంతాలుగానూ, వాటితో దేశ సాంస్కృతిక జీవితానికి ప్రమాదం వస్తుందనీ ప్రకటించేది. రాజకీయ అవసరాల కోసం అమెరికా అనుకూలతను కొన్ని సందర్భాల్లో కొంత తగ్గించుకోటానికీ ప్రయత్నాలను చేసింది. సోషలిజానికీ, క్యాపిటలిజానికీ మధ్యేమార్గంగా ఉండే విధానాలనూ జనసంఘ్ నేతలు ప్రకటించారు. అవన్నీ పెద్ద ప్రభావాన్ని చూపలేదు. మందిర్--మండల్ రాజకీయాలతో వాటి ప్రభావాలు పూర్తిగా తగ్గిపోయాయి. సరిగ్గా అప్పుడే దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలు మొదలయ్యాయి. జనసంఘ్, బీజేపీలు ఎప్పటి నుంచో కోరుకున్న విధానాలను పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది.1990ల నుంచి అన్నివిధాలుగా అమెరికా వైపే మొగ్గినా ఇబ్బందులు తొలగిపోలేదు. భారత్ అవసరాలకు ప్రాధాన్యం ఎప్పుడూ సరిగ్గా దక్కలేదు. ఇరాన్ నుంచి సహజవాయువును చౌకగా పొందటానికి ఎన్నో ఏళ్లపాటు చేసిన ప్రయత్నాలకు అమెరికా గండికొట్టింది. 3000 కిలోమీటర్ల పొడవునా పైపులు వేసి సహజవాయువు తీసుకురావటానికి ఇరాన్-- పాకిస్థాన్--భారత్‌ల మధ్య చర్చలు కొలిక్కి వచ్చే సమయానికి అట్లా జరగటానికి వీల్లేదని ఆదేశిస్తే దాన్ని వదులుకోవాల్సి వచ్చింది. అనుకున్నట్లుగా ఆ సహజవాయువు వచ్చి ఉంటే మన అవసరాలు చాలా తీరేవి. చాలాచోట్ల ఇంటింటికీ వంటగ్యాస్ సరఫరా అయ్యేది. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ కొరత లేకుండా దొరికేది. ఎన్నో పరిశ్రమలకు ఇంధన అవసరాలు తీరేవి. రైతులకు ఎరువుల లభ్యతా పెరిగేది. ఆ తర్వాత చమురు దిగుమతులనూ ఆపేయాల్సి వచ్చింది. ఒకప్పుడు మన చమురు అవసరాల్లో 17శాతం వరకూ ఇరానే తీర్చేది.రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భవిష్యత్తులో ఏ రూపంలో కొనుగోలుచేసినా అపరాధసుంకం వెంటనే అమల్లోకి వస్తుందనీ ట్రంప్ స్పష్టంచేశారు. ఈ షరతుకు అంగీకరించారా? లేదా? అన్న విషయానికి ఇప్పటికీ ప్రభుత్వం సూటిగా సమాధానం చెప్పలేదు. దీంతో ఒత్తిడులకు లొంగిపోయిందనే విమర్శలకు బలం చేకూరింది. ఇక అమెరికా నుంచి వచ్చే అనేక వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులపై సుంకాలను భారత్ గణనీయంగా తగ్గించనున్నదని కూడా ట్రంప్ ముందుగా ప్రకటించేశారు. ఆ తర్వాత విడుదలైన సంయుక్త ప్రకటన, ఒప్పందానికి సంబంధించి రూపొందిన ప్రాతిపదిక పత్రంలో కూడా ట్రంప్ చెప్పినవే ఉన్నాయి. వచ్చే అయిదేళ్లలో 500 బిలియన్ల విలువైన ఉత్పత్తులను భారత్ కొనుగోలు చేస్తుందని హామీ ఇవ్వటం కూడా వివాదాలకు కారణమైంది. అది హామీ కాదు ఆకాంక్ష అని తర్వాత మాటమార్చినా అనుమానాలు తొలగలేదు. వాటన్నిటికంటే ప్రమాదకరంగా పలువురు నిపుణులు భావిస్తున్నది మరొకటి ఉంది. రెండు దేశాల భద్రతకు ఇబ్బంది కలగకుండా ఆర్థిక వ్యవహారాలను నిర్వహించుకోవాలన్నది ఒప్పందంలో కీలకంగా ఉండబోతోంది. అంటే ఒకదేశ భద్రతకు ఇబ్బందిగా ఉండే ఆర్థిక వ్యవహారాలను ఇంకో దేశం చేపట్టకూడదు. అమెరికా భద్రతకు చైనా చిప్‌లను ఉపయోగించటం వల్ల ఇబ్బంది ఉందని భావిస్తే భారత్ కూడా వాటికి దూరంగా ఉండాలి. ఇదేదో చిప్‌లకు, కృత్రిమమేధ లాంటి ఉన్నతస్థాయి సాంకేతిక పరిజ్ఞానాలకో పరిమితం అవ్వాల్సిన పనిలేదు. అవసరాన్ని బట్టి ఏ దేశ ఉత్పత్తికైనా వర్తింపచేసే ప్రమాదం ఉందనే నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా తన భద్రతకు ఫలానా దేశం ప్రమాదకరంగా ఉందని భావిస్తే ఆ దేశంతో లావాదేవీలను కట్టడిచేసుకోవాల్సి వస్తుంది. అవెంత లాభకరంగా ఉన్నా వాటి జోలికి వెళ్లకూడదు.అమెరికా నుంచి పెద్దఎత్తున ఉత్పత్తులను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉంటే ఇప్పటికే ఆ దిశగా వాణిజ్యం జరిగేది. మన అవసరాలకు సరిపడే ఉత్పత్తులను మనం పెట్టగలిగిన ఖర్చుకు ఎగుమతి చేసే స్థితిలో అమెరికా లేదు. ముఖ్యంగా పారిశ్రామిక ఉత్పత్తుల విషయంలో ఇది నిజం. చైనా ఆ స్థాయిలో ఉంది కాబట్టే అక్కడ నుంచి ఎన్నో ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నాం. అమెరికాతో పోల్చితే చైనాతో సత్సంబంధాలు తక్కువ. అయినా ఆర్థికకోణం నుంచే మనం అక్కడ నుంచి దిగుమతులు ఎక్కువ చేసుకుంటున్నాం. ఇప్పుడు అమెరికాతో కుదిరే వాణిజ్య ఒప్పందంలో ఆ కోణంకంటే ట్రంప్ కోరికలను నెరవేర్చటమే ప్రధానంగా మారే ప్రమాదం కనపడుతోంది. బెదిరింపులతో దిగుమతి సుంకాలను పెంచేస్తే అమెరికా అప్పుల బాధ తీరుతుందనీ, అదే ఊపుతో అమెరికా ఎగుమతులు ఎక్కువయ్యేలా ఒత్తిళ్లు తెస్తే దేశంలో కొత్త ఉద్యోగాల సృష్టి జరుగుతుందనీ ట్రంప్ భావిస్తున్నారు. ఈ రెండు లక్ష్యాల భారాన్ని అన్ని దేశాలూ మోయాల్సింది అన్నట్లుగానే ఆయన వ్యవహారం ఉంది.అమెరికా ఒత్తిళ్లను ఎదుర్కొనే స్థితిలో భారత్ లేదా? అంటే పూర్తిగా లేదని చెప్పలేం. కానీ మన విధానాలన్నీ పైవర్గంలోని 10శాతం జనాన్ని దృష్టిలో పెట్టుకునే రూపొందుతున్నాయి. విపత్కర పరిస్థితుల్లో సైతం మిగతా అధికశాతం ప్రజలను కూడగట్టి ఎదుర్కొనే స్థితిలో పైవర్గం లేదు. రెండు వర్గాల మధ్యా ఆర్థిక అంతరాలు పెరిగిపోతుండటంతో ఆ దిశగా ఆలోచనలు కూడా చేయటం లేదు. ఓట్ల కోసం ఉద్వేగ అంశాలను ప్రేరేపించటానికి రాజకీయ పార్టీలు చేసే ప్రయత్నాలకు పైవర్గం కూడా దోహదం చేస్తోంది. అమెరికా లాంటి దేశాలు పెట్టే షరతులకు సర్దుకుపోవటమే పరిష్కారంగా భావిస్తోంది. పైవర్గానికి పట్టుదల, దృఢసంకల్పం ఉండి జాతీయ ప్రయోజనాలు పరమ ప్రధానమైనవిగా భావించి అడుగులు వేస్తే చరిత్రగతి మారిపోయే అవకాశం ఉండొచ్చు. జపాన్‌లోని పైవర్గం ఒకనాడు ఆ పటిమను ప్రదర్శించి యూరప్, అమెరికా ఆధిపత్యాన్ని ఎదిరించి సత్తాను నిరూపించుకుంది.

## అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి

మొదటిపేజీ తరువాయి
అయితే, విధులు సక్రమంగా నిర్వర్తించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలంటూ పిలుపునిచ్చారు.. అసెంబ్లీకి హాజరుకావడం ఎమ్మెల్యేల విధి అని స్పష్టం చేశారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కొందరు సభ్యులు సభకు హాజరుకాకుండానే జీతాభత్యాలు తీసుకుంటున్నారని.. సభకు హాజరుకాని సభ్యులకు జీతం కట్ చేయాలి కదా? అని ప్రశ్నించారు.. ఈ అంశాలన్నీ జాతీయ స్థాయిలో చర్చ చేపట్టామని? ఈ నిబంధన దాదాపు 8 దేశాల్లో అమల్లో ఉందన్నారు. ఇక, అసెంబ్లీలో నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ అటెండెన్స్ బాగా పని చేస్తోందన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. కాగా, తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. మొక్కుబడిగా.. అసెంబ్లీ ప్రారంభమైన తొలిరోజు హాజరై.. ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉంటున్నారు.. మండలికి హాజరైన శాసన సభకు మాత్రం హాజరుకాకపోడంతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలు సందర్భాల్లో ఎమ్మెల్యేల హాజరు విషయంపై చలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే..

## తెలంగాణ గ్రామీణ క్రీడా రంగానికి సాంకేతిక హంగులు

యువకులు, విద్యార్థులు వ్యసనాల బారిన పడకుండా మైదానాలకు తరలి రావాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దాదాపు నాలుగున్నర లక్షల మంది క్రీడాకారులు గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా స్థాయిలో పాల్గొని అందులోంచి 22,000 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.క్రీడాకారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేసే విధంగా సీఎం కప్ గేమ్స్ పేరిట నీలమణి యాప్ ద్వారా ఏఐ కాల్ సెంటర్ ద్వారా 24 గంటల సమాచారాన్ని క్రీడాకారులకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. 44 క్రీడాంశాలు 12 జిల్లాల వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోటీలు విజయవంతం కావాలని ఈ క్రీడలనుంచి మంచి ఛాంపియన్లు వృద్ధిలోకి రావాలని ఆయన అభిలాషించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## తాను జాతిపితనని కేసీఆర్ ఏనాడూ అనలేదు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
72 కిలోల కేక్ కోశారు. కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల పాలనపై తయారు చేసిన డాక్యుమెంటరీని విడుదల చేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యమకారుల మీదకు తుపాకులు తీసుకొని దాడికి వెళ్లిన వారికి జాతి నిర్వచనం ఎలా తెలుస్తుందని అన్నారు. జై తెలంగాణ నినాదం ఇవ్వడానికి భయపడే వారికి, కిరాయి సర్కార్‌కు, తెలంగాణ సోయి లేని వారికి జాతి విలువ ఎప్పటికీ తెలియదని వ్యాఖ్యానించారు. "తెలంగాణలో ప్రజల బాగోగులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరులు, విద్యార్థి అమరవీరుల జాతి మాది. గిరి గీసి కొట్లాడే తెగువ ఉన్న కేసీఆర్ జాతి మాది. రాష్ట్రంలో తెలంగాణవాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతి మాత్రమే ఉన్నాయి. మాది ఫైటర్ల జాతి, వారిది ద్రోహుల జాతి. నా తండ్రి తెలంగాణ జాతికి హీరో అన్న విషయం వాస్తవం. కొంతమంది కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని అంటున్నారు. తెలంగాణనే కేసీఆర్ ఆనవాళ్లు అయినప్పుడు ఎలా చెరిపేస్తారు? ఐకమత్యంగా కలిసికట్టుగా కదం తొక్కి మళ్లీ గులాబీ జెండా ఎగరేసి కేసీఆర్‌ను సీఎం చేయడమే జన్మదినం సందర్భంగా ఇచ్చే చిరుకానుక" అని కేటీఆర్ తెలిపారు.

## శివుడికి ప్రసాదంగా డ్రగ్స్.. సీపీ సజ్జనార్ పోస్టుతో పోలీసుల యాక్షన్

మొదటిపేజీ తరువాయి
తదుపరి చర్యల నిమిత్తం ఫలక్‌నుమా పోలీసులకు అప్పగించారు.

ఏం జరిగిందంటే..

శివరాత్రి రోజున శివుడికి దైవప్రసాదం పేరుతో కొందరు యువకులు మాదకద్రవ్యాలు ప్రదర్శించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోను సీపీ సజ్జనార్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. దేవుడికి మాదకద్రవ్యాలు చూపించడం అత్యంత హేయమైన చర్య అని, వికృతమైన ఉన్మాదమని అన్నారు.

"సాహసం చేశామని అనుకుంటున్నారా!? అస్సలు కాదు. ఇది కటకటాల వెనుకకు చేర్చే తీవ్రమైన నేరం! ఒక్కసారి ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగిస్తే.. జీవితాంతం పశ్చాత్తాపపడాల్సి వస్తుంది. లైకుల కోసం లోకాన్నే మరిచి.. వ్యూస్ కోసం విలువలనే వదిలి.. రీల్స్ కోసం రోడ్డున పడి.. మత్తులో మునిగి.. జీవితాలను నాశనం చేసుకుంటారా? క్షణికానందం ఇచ్చే లైకులు, వ్యూస్ కోసం మీ బంగారు భవిష్యత్తును బలిపెట్టకండి. ఇటువంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించం. బాధ్యులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియాను మీ సృజనాత్మకతకు వేదికగా మార్చుకోండి.. వ్యసనాలకు వాకిలిగా కాదు" అని పోస్టులో పేర్కొన్నారు. పోలీసులు స్పందించడంతో ఆ విషయాన్ని కూడా సీపీ పోస్టు చేశారు. చట్టం వేసే శిక్ష జీవితకాలం వెంటాడుతుందని హెచ్చరించారు.

## లైఫ్ సైన్సెస్ రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి
దాని జిసిసి కార్యకలాపాలను 42,000 చదరపు అడుగుల సౌకర్యంతో విస్తరిస్తోంది. వచ్చే ఏడాదిలోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీలను సృష్టించనుంది. జీఏపీఎఫ్ఏ ఇండోనేషియా విభాగమైన వాక్సిండో యానిమల్ హెల్త్ ప్రైవేట్ లిమిటెడ్, జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక బీఎస్ఎల్-3 వ్యాక్సిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం కోళ్లు, పశువులు, స్వైన్. ఆక్వాకల్చర్ కోసం వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేయడంపై దృష్టి పెడుతుంది. ఎఐ, డేటా సైన్స్ కంపెనీగా పేరొందిన ట్రెడెన్స్ ఐఎన్సీ, ఏఐ-ఆధారిత హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ పై కీలక సేవలు అందించిన సంస్థ, తన హైదరాబాద్ కార్యకలాపాలను నిర్వహించాలని ప్రకటించింది. ఈ కేంద్రం సుమారు 18,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండగా, దీనిలో ప్రపంచ స్థాయి కార్యకలాపాలను నిర్వహించ తలపెడుతున్నది. దీంంతో ఏఐ ఆధారిత హెల్త్ కేర్ రంగంలో మరింత అత్యాధునికత రానుంది. భారతదేశ లైఫ్ సైన్సెస్ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆర్ఎక్స్ ప్రొపె÷-లలెంట్ హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో భారీ స్థాయిలో ఫార్మాట్ లైఫ్ సైన్సెస్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 12 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న 1 మిలియన్ చదరపు అడుగుల అడ్వాన్స్డ్ ల్యాబ్, మౌలిక సదుపాయాలను కలిగి ఉంటుంది. ఇది రాబోయే ఆరు సంవత్సరాలలో మరింత విస్తృతం కానున్నదని మీటింగులో చర్చకు వచ్చింది.

## విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

మొదటిపేజీ తరువాయి
విశాఖపట్నం: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విశాఖపట్నం చేరుకున్నారు. ఐఎన్ఎస్ డేగాకు వచ్చిన రాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి స్వాగతం పలికారు. వీరితోపాటు ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు ఉన్నారు. విశాఖ తీరంలో ఫిబ్రవరి 18న అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026 జరగనుంది. ఈ సమీక్షకు రాష్ట్రపతి హాజరుకానున్నారు. 19న మిలాన్, ఇంటర్నేషనల్ సిటీ పరేడ్, 20న ఐయాన్ కాన్లైవ్ ఆఫ్ చీఫ్స్ కార్యక్రమాలు జరగనున్నాయి.

## డియర్ ఫ్రెండ్.. ముంబయిలో కలుద్దాం: మెక్రాన్‌కు ప్రధాని మోదీ స్వాగతం

మొదటిపేజీ తరువాయి
భారత పర్యటనకు వచ్చిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్‌ను ప్రధాని మోదీ స్వాగతించారు. ముంబయిలో కలుద్దామంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

"భారత్‌కు స్వాగతం. ఈ పర్యటనలో భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నాం. మన చర్చలు వివిధ రంగాల్లో రెండు దేశాల సహకారాన్ని బలోపేతం చేస్తాయని, ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నాను. ముంబయి, దిల్లీల్లో మీతో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నాను" అని ఎక్స్‌లో మోదీ (గ్రావీ వీశీంఱ) రాసుకొచ్చారు. ఈ సందర్భంగా మెక్రాన్‌ను ఫ్రెండ్ అని సంబోధించారు. తన మూడు రోజుల భారత్ పర్యటన గురించి మెక్రాన్ చేసిన పోస్టుకు మోదీ ఈవిధంగా బదులిచ్చారు.

సోమవారం రాత్రి మెక్రాన్ ముంబయికి చేరుకున్నారు. ఆయనకు ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్వాగతం పలికారు. 19న దిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో మెక్రాన్ పాల్గొంటారు. భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు మెక్రాన్ పర్యటన సమయంలోనే ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్టు విలువ రూ.3.25 లక్షల కోట్లు. ఇది ఖరారైతే దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలవనుంది. ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026పై ప్రధాని మోదీ స్పందించారు. అది ఆలోచనలు, ఉద్దేశాలు, ఆవిష్కరణల సమాహారం అని అభివర్ణించారు.

## ఏప్రిల్‌లో బెంగాల్, తమిళనాడు ఎన్నికలు..!

మొదటిపేజీ తరువాయి
పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు ఎన్నికల కమిషన్ వర్గాలు వెల్లడించాయి. ఈ రెండు రాష్ట్రాలతో పాటు అస్సాం, కేరళ, పుదుచ్చేరిలలో ఒకేసారి పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్ ను మార్చి మధ్యలో ఈసీ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల సన్నద్ధతను అంచనా వేయడానికి ఈసీ అధికారులు ఇప్పటికే పర్యటన ప్రారంభించారు. ప్రస్తుతం అస్సాంలో ఉన్నారు.

పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం జూన్ 15న ముగుస్తుండగా.. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌ల పదవీకాలాలు మేలో ముగుస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఈసీ నిర్వహిస్తోన్న 'సర్' ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. పుదుచ్చేరి ఓటర్ల తుది జాబితాను ఫిబ్రవరి 14న ప్రచురించింది. తమిళనాడు తుది జాబితాను నేడు విడుదల చేయనుంది. అస్సాంలో ఫిబ్రవరి 10న, కేరళలో ఫిబ్రవరి 21న, పశ్చిమ బెంగాల్లో ఫిబ్రవరి 28న తుది జాబితాలు విడుదలకానున్నాయి.

## కమల్‌హాసన్ 'ఎంఎన్ఎం' పార్టీకి టార్చ్‌లైట్ గుర్తు

మొదటిపేజీ తరువాయి
కమల్ హాసన్ మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీకి భారత ఎన్నికల సంఘం టార్చ్‌లైట్ గుర్తును కేటాయించింది. పుదుచ్చేరిలో ఎన్నికల కోసం ఈ గుర్తును కేటాయించినట్లు మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అక్కడ అన్ని నియోజకవర్గాల్లో ఈ గుర్తుతో ఎంఎన్ఎం బరిలోకి దిగనుంది.

విడుదలకు ముందు 'పేరు' మార్పు.. మేకర్స్ నిట్టూర్పు!

ఈ ఏడాది శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుర్తింపుపొందని రాజకీయ పార్టీలు గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఇటీవల కోరిన సంగతి తెలిసిందే. ఈ మేరకు.. దిల్లీలోని ప్రధాన ఎన్నికల కమిషన్ కార్యాలయంలో ఎంఎన్ఎం పార్టీ పది చిహ్నాలు ఉన్న జాబితాను అందించి, వాటిలో ఒక దానిని కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తమిళనాడులో జరగనున్న ఎన్నికల్లో కూడా ఈ పార్టీ ఇదే గుర్తుతో పోటీ చేయనుంది. అవినీతిని నిరోధించడమే లక్ష్యంగా కమల్‌హాసన్ (ఖుఎుశ్రీ ఝుఖుఅ) 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే.

## చంద్రబాబు విజన్‌కు ప్రపంచ గుర్తింపు

మొదటిపేజీ తరువాయి
విజన్ ఉన్న నాయకుడి విలువ ప్రపంచానికి తెలిసిందని, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనా విధానాన్ని, టెక్నాలజీ దూరదృష్టిని ప్రశంసించడం రాష్ట్రానికి గర్వకారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రాన్ని బిల్ గేట్స్ సందర్శించి, రియల్ టైమ్ గవర్నెన్స్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించడం చంద్రబాబు విజన్‌కు దక్కిన ప్రపంచ స్థాయి గుర్తింపు అని పేర్కొన్నారు. చంద్రబాబు గ్లోబల్ స్థాయి దూరదృష్టి కలిగిన నాయకుడని బిల్ గేట్స్ కొనియాడారని పల్లా వివరించారు. డిజిటల్ గవర్నెన్స్‌ను ప్రజల జీవితాలతో ఇంత సమర్థంగా మేళవించిన నాయకుడు చాలా అరుదని గేట్స్ వ్యాఖ్యానించినట్లు తెలిపారు. ప్రపంచ వేదికలపై తాను సిద్ధాంతపరంగా వివరిస్తున్న అంశాలను చంద్రబాబు క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపారని గేట్స్ స్పష్టం చేశారన్నారు. భారతదేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని బిల్ గేట్స్ పేర్కొన్నట్లు వెల్లడించారు. టెక్నాలజీని ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో ఉపయోగించడం చంద్రబాబు ప్రత్యేకత అని కొనియాడారన్నారు. తొలినాళ్లలో చంద్రబాబును కలిసినప్పుడే ఆయనలో అసాధారణ ముందుచూపు కనిపించిందని, నాటి సింగపూర్ ప్రధాని స్థాయిలో ఆలోచించిన భారతీయ నాయకుడు ఆయనేనని గేట్స్ గుర్తు చేసుకున్నట్లు పల్లా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలను సాధించడంలో గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నామని బిల్ గేట్స్ ప్రకటించడం విశేషమన్నారు. ఆరోగ్య రంగంలో అమలు చేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని అద్భుతమైన మోడల్‌గా గేట్స్ ప్రశంసించారని తెలిపారు. చంద్రబాబును తన 'పాత మిత్రుడు'గా గేట్స్ అభివర్ణించడం మూడు దశాబ్దాల పరస్పర గౌరవానికి నిదర్శనమన్నారు. 90వ దశకంలో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఏర్పాటుకు చంద్రబాబు ఇచ్చిన మద్దతే నేటి డిజిటల్ పాలనకు పునాది అని బిల్ గేట్స్ స్పష్టం చేసినట్లు పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# రాజకీయ ఏకాకి వైసీపీ -- జడ శ్రవణే దిక్కయ్యారా?

**భారతీయ వెలుగు విజయవాడ**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ -- విశ్వసనీయమైన రాజకీయ భాగస్వాముల కొరత. సజ్జల రామకృష్ణారెడ్డి వంటి కీలక నేతలు సమాన భావజాలం ఉన్న పార్టీలతో కలిసి పోరాడతామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు కనిపించడం లేదు. వైసీపీకి తోడుగా నిలిచే వారు కావాలని పార్టీ అధిష్టానం కోరుకుంటున్న తరుణంలో, కేవలం జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రవణ్ కుమార్ వంటి వారే ఆ పార్టీకి దగ్గరవుతున్నారు.



### జడ శ్రవణ్‌ను పట్టుకుని ఈదుతున్న వైసీపీ

గత ఎన్నికల్లో కనీస ఓటు బ్యాంకును కూడా నిరూపించుకోలేకపోయిన శ్రవణ్ కుమార్ వంటి నేతలను అక్కున చేర్చుకోవడం వల్ల వైసీపీకి రాజకీయంగా వచ్చే లాభం ఎంతో ఎవరూ అంచనా వేయలేరు. ఒకప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు జరుగుతున్నాయని జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన శ్రవణ్, ఇప్పుడు అదే పార్టీకి మద్దతుగా నిలవడం రాజకీయ వింతగా మారింది. వైసీపీ రాజకీయంగా ఏకాకి కావడానికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీతో ఆ పార్టీకి ఉన్న సన్నిహిత సంబంధాలేనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీజేపీ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ .. వైసీపీకి మద్దతు ఇచ్చేందుకు సుముఖంగా లేవు. సజ్జల రామకృష్ణారెడ్డి కలిసి వచ్చే పార్టీలను ఆహ్వానిస్తున్నప్పటికీ, బీజేపీ నీడ పడటానికి ఇష్టపడని ఏ పార్టీ కూడా వైసీపీ వైపు కన్నెత్తి చూడటం లేదు.

### ఎవరూ నమ్మకుండా చేసుకున్న జగన్

గత ఐదేళ్ల పాలనలో వైసీపీ అనుసరించిన ఒంటరి పోరు వ్యూహం ఇప్పుడు ఆ పార్టీకి శాపంగా మారింది. సంక్షేమ పథకాల ద్వారా 5 కోట్ల మందిని నేరుగా టచ్ చేశామని పార్టీ నేతలు చెబుతున్నప్పటికీ, ఇతర రాజకీయ పార్టీలతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించడంలో వైఫల్యం చెందారు. నాయకత్వంలోని లెక్కలేనితనం, అహంకారం వల్ల సొంత పార్టీ నేతలే పార్టీకి దూరమవుతున్న తరుణంలో, కొత్త మిత్రులు రావడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. రాజకీయంగా వైసీపీ ఉనికి చాటుకోవాలంటే బలమైన రాజకీయ మిత్రులు అవసరం. కానీ, కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసం వచ్చే జడ శ్రవణ్ వంటి వారు పార్టీకి వాల్యూ యాడ్ చేయడం అటుంచితే, పార్టీ ఫేస్ వాల్యూని మరింత తగ్గించే ప్రమాదం ఉంది.

### ఇండియా కూటమిలో జగన్ చేరితేనే మిత్రులు

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ఇండియా కూటమిలో చేరడం అనేది మంచి ఆప్షన్ అని ఎక్కువ మంది అభిప్రాయం. ప్రస్తుతం ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ-బీజేపీ-జనసేన కూటమిని జాతీయ స్థాయిలో ఢీకొట్టడానికి జగన్‌కు ఇండియా కూటమి ఒక వేదికగా ఉపయోగపడవచ్చు. ఒకవేళ జగన్ ఈ కూటమిలో చేరితే, రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక ఓట్లు , మైనారిటీ ఓట్లు గంపగుత్తగా వైసీపీకి పడే అవకాశం ఉంది. గతంలో ఆయన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు తెలపడం , కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో అవసరమైనప్పుడు సహకరించడం వల్ల, ఆయనను ఇండియా కూటమి నేతలు ఎన్డీయే అనధికార భాగస్వామిగా భావిస్తున్నారు. అంతేకాకుండా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి జగన్ సోదరి వైఎస్ షర్మిల నాయకత్వం వహిస్తుండటంతో ఆయనను ఇండియా కూటమిలో కూడా చేర్చుకోవడం కష్టంగా భావిస్తున్నారు. అందుకే జగన్‌కు మిత్రులు లేరు.. సింహం సింగిల్ అని డైలాగులు చెప్పుకోవాల్సిన పరిస్థితే కొనసాగనుంది.

# బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షునిగా "చింతా తమ్మిరెడ్డి"

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
పార్టీ అధిష్టానం తనపై ఉంచిన బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తానని చింతా తమ్మిరెడ్డి అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షునిగా సీనియర్ నేత చింతా తమ్మిరెడ్డి నియమితులైన సందర్భంగా తమ్మిరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, అనపర్తి బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయిలో అన్నదాతల



సమస్య పట్ల పూర్తి అవగాహన, పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న చింతా తమ్మిరెడ్డి కి పార్టీ పదవి దక్కడం పట్ల రాయవరం మండల ఇంచార్జ్ కోన సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి రైతుకు చేరే విధంగా తమ్మిరెడ్డి కీలక పాత్ర పోషిస్తారని మాకు పూర్తి నమ్మకం ఉందని కోన సత్యనారాయణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనంతరం చింతా తమ్మిరెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నియమకానికి సహకరించిన కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, రాష్ట్ర నాయకులు తమలంపూడి రామకృష్ణారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.తమ్మిరెడ్డిని అభినందించిన వారిలో రాయవరం మండల అధ్యక్షులు శాఖ దుర్గ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చాట్రాతి జానకి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీదేవి,చిరట్ల సుబ్బారావు, అంగర జనార్ధన స్వామి తదితరులు ఉన్నారు.

# బిల్ గేట్స్‌పైనా బురద -- మనకి కృతజ్ఞత ఉండదా!?

**భారతీయ వెలుగు విజయవాడ**
బిల్ గేట్స్ ఏపీ, మహారాష్ట్రలో పర్యటించడంపై కొందరు మేధావులు,ఏపీని నాశనం చేయడానికి ఎప్పుడూ రెడీగా ఉండే వైసీపీ నేతలు అతిగా స్పందిస్తున్నారు. ఆయనతో జెఫ్రీ ఎప్ స్టీన్ తో కలిసి నేరాలకు పాల్పడినట్లుగా ప్రచారం చేస్తున్నారు. ఏవేవో సోషల్ మీడియా పుకార్లను తెచ్చి నిందిస్తున్నారు. అలాంటి వ్యక్తిని ఇండియాకు ఎందుకు ఆహ్వానించారని.. ఎందుకు స్వాగతించారని సొల్లు చెబుతున్నారు. బిల్ గేట్స్ వ్యక్తిగతంగా తప్పు చేస్తే అమెరికా చట్టాలు వదిలి పెట్టవు. ఆయనపై ఎలాంటి నేరారోపణలు లేవు. అయినా ఆయన రాకపై సోషల్ మీడియాలో ఖాతాలున్నాయని ..చేతిలో మీడియా ఉందని ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు.



### ఎప్‌స్టీన్‌తో పరిచయాలపై బిల్ గేట్స్ విచారం

బిల్ గేట్స్ తన గతంలో జెఫ్రీ ఎప్ స్టీన్‌తో ఉన్న పరిచయాల పట్ల ఇప్పటికే పలుమార్లు బహిరంగంగా విచారం వ్యక్తం చేశారు. ఆయనతో గడిపిన ప్రతి నిమిషానికి నేను చింతిస్తున్నాను అని ఆయన స్వయంగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి తన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న కొన్ని పొరపాట్లు లేదా నిర్ణయాల వల్ల ఆయన సాధించిన అద్భుతమైన సాంకేతిక విజయాలను, ప్రపంచానికి అందించిన సాఫ్ట్‌వేర్ విప్లవాన్ని తక్కువ చేసి చూడటం సరికాదు. అమెరికా వంటి దేశాల్లో చట్టం ఎవరినీ వదిలిపెట్టదు. అక్కడ ఆయనపై నేరారోపణలు ఏవీ రుజువు కాలేదు . కేవలం ఒక దాతృత్వ కోణంలోనే పరిచయాలు పెంచుకున్నారని స్పష్టం చేశారు.

### భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ అపార సేవలు

బిల్ గేట్స్ కేవలం సంపదను కూడబెట్టడమే కాకుండా, తన సంపాదనలో అత్యధిక భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఉద్దేశంతో గేట్స్ ఫౌండేషన్‌ను స్థాపించారు. 2026 సంవత్సరానికి గాను ఈ ఫౌండేషన్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 9 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 90,000 కోట్లు రికార్డు బడ్జెట్‌ను ప్రకటించింది. ముఖ్యంగా భారత్‌లో 2003 నుండి హెచ్‌ఐవి నివారణ, పోలియో నిర్మూలన, మాతా శిశు ఆరోగ్యం వంటి రంగాల్లో ఈ ఫౌండేషన్ వేల కోట్లు ఖర్చు చేసింది. దాదాపు 6 లక్షల కొత్త హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్లను నివారించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించిందనేది కాదనలేని వాస్తవం.

### ఏపీకి అనేక రకాలుగా సాయం

అమరావతి పర్యటనలో ఆయన ఆసక్తి కనబరిచిన ఆర్టీజీఎస్ , ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలు, వ్యవసాయ సాంకేతికతలు అన్నీ భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సోపానాలు. కుప్పంలో అమలవుతున్న సంజీవని వంటి ప్రాజెక్టులు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో గేట్స్ ఫౌండేషన్ ఇస్తున్న సహకారానికి నిదర్శనం. అంతర్జాతీయ స్థాయిలో ఒక టెక్ దిగ్గజం గా, మహా దాత గా పేరున్న వ్యక్తిని ఎప్‌స్టీన్ ఫైల్స్ పేరుతో నిందించడం అంటే, మన అభివృద్ధికి తోడ్పడుతున్న వ్యక్తిని విమర్శించడమే. టెక్ ప్రపంచంపై నిందలు వేసే క్రమంలో వాస్తవాలను విస్మరించి, కేవలం వివాదాలకే ప్రాధాన్యత ఇవ్వడం మేధావి వర్గం సంకుచిత స్వభావాన్ని సూచిస్తోంది. ఇది మానవ లక్షణం అనిపించుకోదు. దురదృష్టవశాత్తూ మన దగ్గర అలాంటి లక్షణాలు ఉన్న వాళ్లు ఎక్కువగా ఉన్నారు.

# బీఆర్ఎస్‌తో పొత్తుకు బీజేపీ హైకమాండ్ అంగీకరిస్తుందా !?

**భారతీయ వెలుగు హైదరాబాద్**
తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలను విశ్లేషించిన వారికి బీఆర్ఎస్-బీజేపీ పొత్తు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. స్థానిక సంస్థల్లో అధికారం కోసం కొన్ని చోట్ల ఈ రెండు పార్టీలు అనూహ్యంగా చేతులు కలపడం భవిష్యత్తు పొత్తులపై చర్చకు దారితీసింది. రాష్ట్రవ్యాప్త మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించినప్పటికీ, కొన్ని మున్సిపాలిటీల్లో అధికారం దక్కించుకోవడానికి బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయకారి అవగాహన కుదిరినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా కామారెడ్డి వంటి చోట్ల బీఆర్ఎస్-కాంగ్రెస్ కలిస్తే, మరికొన్ని చోట్ల బీజేపీ మద్దతుతో బీఆర్ఎస్ పీఠాలను కైవసం చేసుకుంది.

### బీఆర్ఎస్, బీజేపీ పొత్తుపై చాలా కాలంగా ప్రచారం

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పొత్తు పొడుస్తుందని చాలా కాలంగా ప్రచారం ఉంది. అసలు విలీనం కోసమే కేటీఆర్ ప్రయత్నించారని సీఎం రమేష్ తో పాటు కవిత కూడా చెప్పారు. దానికి తగ్గట్లుగానే బీజేపీపై బీఆర్ఎస్ పెద్దగా ఎప్పుడూ స్పందించిన దాఖలాలు లేవు. పైపైన విమర్శలు చేస్తున్నారు కానీ ఎప్పుడూ కేంద్రాన్ని టార్గెట్ చేయడం లేదు. పొత్తుల కోసమే... బీజేపీ పెద్దల్ని నొప్పించకుండా మాట్లాడుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

### బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో భిన్నాభిప్రాయాలు

అయితే తెలంగాణ బీజేపీలో బీఆర్ఎస్‌తో పొత్తు అంశంపై స్పష్టమైన చీలిక కనిపిస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గతంలో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని స్పష్టం చేసినప్పటికీ, తాజా రాజకీయ పరిణామాల దృష్ట్యా ఆయన సానుకూలంగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే, ఈటల రాజేందర్, బండి సంజయ్ వంటి నేతలు బీఆర్ఎస్ అవినీతిపై పోరాడి ఎదిగిన వారు కావడంతో, వారు పొత్తును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. అటు బీఆర్ఎస్ కూడా ఉనికిని చాటుకోవడానికి బీజేపీ సహకారం అవసరమని భావిస్తున్నట్లు కేడర్ సంకేతాలు ఇస్తోంది.

### అంతా హైకమాండ్ చేతుల్లోనే !

అసలు ప్రశ్నల్లా బీజేపీ హైకమాండ్ ఆలోచనల చుట్టూనే తిరుగుతోంది. ప్రధానమంత్రి మోదీ గతంలో బీఆర్ఎస్‌తో పొత్తుకు ఆస్కారమే లేదు అని కచ్చితంగా చెప్పినప్పటికీ, 2026 నాటి రాజకీయ అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు మారవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను అడ్డుకోవడానికి బీఆర్ఎస్‌ను బలహీనపరచడమా లేక వారితో జతకట్టడమా అనే ద్వంద్వ స్థితిలో కేంద్ర నాయకత్వం ఉంది. ఒకవేళ హైకమాండ్ ఆదేశిస్తే, స్థానిక నేతలు ఇష్టం లేకపోయినా పొత్తుకు అంగీకరించక తప్పని పరిస్థితి ఏర్పడవచ్చు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటే రెండు పార్టీల ఓటు బ్యాంకు కలిపి కాంగ్రెస్‌ను అధిగమించే అవకాశం ఉందని మున్సిపల్ ఎన్నికల గణాంకాలు చెబుతున్నాయి. అయితే, ఈ పొత్తు వల్ల మైనారిటీ ఓట్లు , తటస్థ ఓటర్లు పూర్తిగా దూరమవుతారనే ఆందోళన కూడా ఉంది. పొత్తుల గురించి ఫైనల్ కావాలంటే.. ఎన్నికలు రావాల్సి ఉంటుంది.

# సాయిబాబా ను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/బలభద్రపురం):**
సాయిబాబా కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. మంగళవారం బిక్కవోలు మండలం బలభద్రపురం షిరిడి సాయిబాబా (ఆంధ్ర షిరిడి) 21 వ వార్షికోత్సవం సందర్భంగా అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబాను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు పూలమాల, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సబ్బెళ్ళ సుజాత వీర్రాఘవ రెడ్డి, పంచాయతి పాలకవర్గ సభ్యులు కోనాల కృష్ణారెడ్డి, సత్తి సుబ్బారెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి (ఎల్ఐసి), గొర్రెపూడి శ్రీనివాస్, నల్లమిల్లి రత్నారెడ్డి, బుచ్చిలింగం తదితరులు ఉన్నారు.





# జనసేన సభ్యత్వం... సౌండ్ లేదేంటి?

**భారతీయ వెలుగు విజయవాడ**
జనసేన పార్టీలో సభ్యత్వ నమోదు విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఏడాది పార్టీ సభ్యత్వాలను జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రారంభించారు. తొలి సభ్యత్వం తనే తీసుకుని పార్టీకి 2 కోట్ల రూపాయలు విరాళంగా అందించారు. అనంతరం పలువురు నాయకులు కూడా స్పందించి.. సభ్యత్వాలు తీసుకున్నారు.ఇక, సోమవారం ఈ విషయంపై ఎవరూ స్పందించలేదు. సహజంగా సభ్యత్వ నమోదు అనగానే పార్టీల్లో ప్రత్యేక హడావుడి కనిపిస్తుంది. గతంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించగానే.. నగరాల్లో ప్రత్యేక టెంట్లు వేసుకుని టార్గెట్ పూర్తి చేసేందుకు ప్రయత్నించారు. ఒకరిని మించి మరొకరు అన్నట్టుగా నాయకులు సభ్యత్వ నమోదు విషయంలో పోటీ పడ్డారు. కానీ.. ఇప్పుడు మాత్రం ఆ తరహా దూకుడు కనిపించలేదు.




ఈ విషయంపైనే కొందరు మీడియా మిత్రులు జనసేన నాయకులను పలకరించినప్పుడు.. చిత్రమైన సమాధానం వచ్చింది. సభ్యత్వం జరుగుతుంది.. అని కొందరు వ్యాఖ్యానిస్తే.. తమకుఎలాంటి టార్గెట్లు విధించలేదని మరికొందరు చెప్పారు. అంటే.. పార్టీ అధిష్టానం నాయకులకు.. సభ్యత్వం విషయంలో ఎలాంటి టార్గెట్లు విధించలేదని తెలుస్తోంది. కానీ, వాస్తవానికి ఏ పార్టీ అయినా.. లక్ష్యం నిర్దేశం చేస్తుంది. నగరాలు, పట్టణాల పరిధిలో ఎక్కువగా సభ్యత్వం రావాలని కోరుతుంది.
గతంలోనూ జనసేనలో ఇలానే లక్ష్యాలు నిర్దేశించారు. కానీ, ఈ సారి మాత్రం దీనికి భిన్నంగా పార్టీ లక్ష్యాలు నిర్దేశించిలేదని నాయకులే చెబుతున్నారు. దీంతో ఎవరికి వారు తమకు సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.
ప్రస్తుతం పార్టీల సభ్యత్వాల్లో టీడీపీ ముందుంది. తర్వాత.. స్థానంలో వైసీపీ ఉంది. దీనిని అధిగమించి.. ముందుకు సాగాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. కానీ, తమకు ఎలాంటి లక్ష్యాలు నిర్దేశించలేదని చెబుతున్న జనసేన నాయకులు మౌనంగా ఉంటున్నారు. మరి దీనిపై సరైన దిశానిర్దేశం చేస్తారో.. లేక ఇలానే ఉంటారో చూడాలి. ప్రస్తుతానికి అయితే.. సభ్యత్వ నమోదు వ్యవహారం.. ఎక్కడా కనిపించడం లేదు.

# కాటన్ బ్యారేజ్ లేని గోదావరి డెల్టా ఊహించలేము: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

- మరమ్మతులకు నిధులు మంజూరు పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/అమరావతి):**
కాటన్ బ్యారేజ్ లేని గోదావరి డెల్టా ఊహించలేమని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో దాదాపు 10.5 లక్షల ఎకరాలకు సాగునీరు, రెండు కోట్ల మంది ప్రజలకు మంచినీరు,గోదావరి జిల్లాలోని పరిశ్రమలు, లక్షల ఎకరాల్లో చేపల చెరువుకు నీరందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించారు.మంగళవారం శాసనసభ సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాటన్ బ్యారేజ్ విశిష్టత, రైతుల సమస్యలు గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు బ్యారేజ్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన సందర్భంగా గోదావరి వాసిగా, ఒక ప్రజాప్రతినిధిగా రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. 2022 లో 117 గేట్లు మార్చాలని సి డబ్ల్యూ సి నిపుణులు హెచ్చరించినా ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు రూ.200 కోట్లు నిధులు ఇస్తామన్న నిర్లక్ష్యం చేశారని తెలిపారు.2014 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా 31.77 కోట్లతో 64 గేట్లు రిపేరు చేయడం జరిగిందని అన్నారు.197 గేట్లు లో 117 ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని త్వరలో ఆ పనులు పూర్తి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని చపాతి ద్వారా మంత్రి దృష్టికి ఎమ్మెల్యే నల్లమిల్లి తీసుకెళ్లడం జరిగింది. అపర భగీరధుడిగా పేరు ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గోదావరి ముద్దుబిడ్డ రామానాయుడు అటల్ బ్యారేజ్ కు నిధులు మంజూరు చేసినట్టుగానే గోదావరి డెల్టాల లాకులు, షట్టర్లు నిధుల మంజూరు చేసి లీకులు అరికట్టాలని ఎమ్మెల్యే కోరారు. వెంకట నగర్ లిఫ్ట్ ఇరిగేషన్,ఇంకా పెదపూడి, రంగంపేట మండలాలకు చెందిన నీటి సమస్యలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లేవనెత్తి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు కి సభలో విజ్ఞప్తి చేశారు.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సురేంద్ర (ఫైల్ ఫోటో ).

**నెల్లూరు జిల్లాలో విషాదం.. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.**
వింజమూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఎస్ పేట మండలం రాజవోలు గ్రామానికి చెందిన కూరపాటి సురేంద్ర (27) మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మెడికల్ షాపులో పనిచేస్తూ అందరితో కలుపుగోలుగా ఉండే సురేంద్ర మరణవార్త విని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.
మృతుడికి రెండేళ్ల క్రితమే వివాహం జరగగా, ఏడాది వయసున్న పాప ఉంది.



# శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజు గారి 287వ జయంతి






**భారతీయ వెలుగు ఫిబ్రవరి 17**

మోకిల తాండకు చెందిన యువజనులు వర్త్య మోహన్ నాయక్, వర్త్య మల్లు నాయక్ గార్లు ఈరోజు పాఠశాల విద్యార్థులకు 100 నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చదువుకున్న మా తాండ పాఠశాలకు మా వంతు కర్తవ్యంగా విద్యార్థులకు ఇతోధికంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో... ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలియజేశారు భవిష్యత్తులో మా పరంగా పాఠశాలకు.. సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

విద్యార్థులు అందరూ కంప్యూటర్ విద్య నందు నైపుణ్యాన్ని, మెళకువలను పొందెందుకు వీలుగా త్వరలో ఒక కంప్యూటర్ ను అందజేయనున్నట్లు వారు తెలిపారు. వారిని పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల బృందం తరపున శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది

# కాలనీల అభివృద్ధికి బాటలు...!

- వీధి లైట్ల మరమ్మతుల,...టైమర్లు మార్పిడి
- చీకటి నుంచి వెలుగులోకి కాలనీలు : గాదె శివ





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్ పల్లి**

ఉమ్మడి కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ 114 డివిజన్‌లోని గోపాలనగర్ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా సమస్యగా ఉన్న వీధి లైట్ల మరమ్మతుల,టైమర్లు మార్పిడి కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కుకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోపాలనగర్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ విద్యార్థి నాయకులు జేఏసీ చైర్మన్ డా,, బిక్షపతి, జేఎన్టీయూ జాక్ అధ్యక్షుడు సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ విక్రాంత్,ఎలక్ట్రికల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యలపై స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ స్థానికంగా ప్రజలతో కలిసి పని చేస్తోందని నాయకులు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన వీధి లైట్ల సమస్యను పరిష్కరించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీధి లైట్లతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బంట్వారంలో ఘనంగా కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు



**భారతీయ వెలుగు / బంట్వారం ప్రతినిధి :ఫిబ్రవరి 18:**

బంట్వారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో బస్‌స్టేషన్ ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో ఆయన పోషించిన పాత్ర చారిత్రాత్మకమని, ఉద్యమ నాయకుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, గ్రామాల అభ్యున్నతికి ఆయన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర పురోగతికి బాటలు వేసాయని వివరించారు. రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించారని, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని నాయకులు గుర్తుచేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని పెంపొందించిన మహానేతగా కేసీఆర్ నిలిచారని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. యువకులు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా మార్చగా, గ్రామ పెద్దలు ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల అనంతరం మిఠాయిల పంపిణీ నిర్వహించారు.

# ముంబై తీరంలో హైడ్రామా

- మూడు ఇరాన్ చమురు నౌకలను సీజ్ చేసిన భారత్!
- అమెరికా ఆంక్షల జాబితాలో ఉన్న ట్యాంకర్లను పట్టుకున్న కోస్ట్ గార్డ్
- ఈ నౌకలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన ఇరాన్
- భారత తీరంలో నిఘాను భారీగా పెంచిన అధికారులు
- భారత్-అమెరికా మైత్రి బలపడుతున్న వేళ ఈ పరిణామం



**భారతీయ వెలుగు న్యూఢిల్లీ**

అంతర్జాతీయ ఆంక్షలను ఉల్లంఘిస్తూ భారత జలాల్లో అక్రమంగా చమురు రవాణా చేస్తున్న మూడు భారీ ట్యాంకర్లను ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అమెరికా ఆంక్షల జాబితాలో ఉండి, ఇరాన్‌తో సంబంధాలున్న ఈ నౌకలను ముంబై తీరానికి సుమారు 100 నాటికల్ మైళ్ల దూరంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం వాటిని ముంబై నౌకాశ్రయానికి తరలించారు.

స్టెల్లార్ రూబీ, ఆస్ఫాల్ట్ స్టార్, అల్ జఫ్జియాగా గుర్తించిన ఈ నౌకలు, అధికారుల కళ్లుగప్పేందుకు తరచూ తమ గుర్తింపును మార్చుకుంటున్నట్లు తేలింది. అంతేకాకుండా, సముద్రం మధ్యలోనే ఒక నౌక నుంచి మరో నౌకకు చమురును బదిలీ (షిప్-టు-షిప్ ట్రాన్స్‌ఫర్) చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఆంక్షల నుంచి తప్పించుకోవడానికే విదేశాల్లో ఉన్న యజమానులు ఈ పద్ధతిని అనుసరిస్తున్నారని అధికారులు భావిస్తున్నారు.

భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను తగ్గించుకోవడానికి అంగీకరించిన వెంటనే, అమెరికా భారత వస్తువులపై దిగుమతి సుంకాలను తగ్గించింది. ఈ నేపథ్యంలోనే ఇరాన్ సంబంధిత నౌకలపై భారత్ కఠినంగా వ్యవహరిస్తోందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

అయితే, ఈ మూడు ట్యాంకర్లతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఇరాన్‌కు చెందిన 'నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ' స్పష్టం చేసింది. మరోవైపు, ఈ ఘటనతో అప్రమత్తమైన భారత కోస్ట్ గార్డ్.. తీరప్రాంత గస్తీని కట్టుదిట్టం చేసింది. ప్రస్తుతం 55 నౌకలు, 12 విమానాలతో నిరంతర నిఘా కొనసాగిస్తోంది.

# టీఎస్ఎస్పీడీసీఎల్‌కు రూ.15 కోట్లు డిపాజిట్ చేయండి..

- గీతంకు సుప్రీంకోర్టు ఆదేశం
- గీతం పిటిషన్ పై కీలక ఆదేశాలు జారీ చేసిన సుప్రీంకోర్టు
- ఉభయ పక్షాల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి
- గీతం ఒక విద్యాసంస్థ అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నామన్న సుప్రీంకోర్టు



**భారతీయ వెలుగు న్యూఢిల్లీ**

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్), గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (గీతం) మధ్య కొనసాగుతున్న విద్యుత్ బకాయిల వివాదంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గీతం విద్యాసంస్థ నాలుగు వారాల్లోగా రూ.15 కోట్లను విద్యుత్ సంస్థ వద్ద డిపాజిట్ చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఉభయ పక్షాల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం పేర్కొంది. గీతం ఒక విద్యాసంస్థ అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నామని, అందుకే తాత్కాలిక వెసులుబాటు కల్పిస్తున్నామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

వీబీసీ ఫెర్రో అలాయ్స్ సంస్థ చెల్లించాల్సిన రూ.118 కోట్ల విద్యుత్ బకాయిలను, ఆ సంస్థతో సంబంధం ఉన్న గీతం చెల్లించాలని టీఎస్ఎస్పీడీసీఎల్ నోటీసులు జారీ చేసింది. బకాయిలు చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని కూడా హెచ్చరించింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించగా.. వివాదం పరిష్కారం అయ్యే వరకు రూ.54 కోట్లు చెల్లించాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వులను గీతం యాజమాన్యం ఈ నెల 5న సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, జస్టిస్ అలోక్ అరాధేల్‌లతో కూడిన ధర్మాసనం నిన్న ఈ పిటిషన్‌ను విచారించింది. తమ వివరణను పరిగణనలోకి తీసుకోకుండానే టీఎస్ఎస్పీడీసీఎల్ నోటీసులు జారీ చేసిందని గీతం వాదించింది. వాదనలు పరిశీలించిన ధర్మాసనం.. గీతం సంస్థ నాలుగు వారాల్లో రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని ఆదేశిస్తూ, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న ప్రధాన రిట్ పిటిషన్‌ను త్వరితగతిన విచారించి పరిష్కరించాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. ఈ కేసుకు సంబంధించిన స్పెషల్ లీవ్ పిటిషన్‌తో పాటు ఇతర అనుబంధ పిటిషన్లపై విచారణను ముగించింది.

# ఇళయరాజా: తాను తవ్వుకొన్న గోతులో తానే!



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

ఇళయరాజా అందరిపైనా కేసులు వేయడమే కానీ, ఇళయరాజాపై మరొకరు కేసు వేయడం చూశారా? ఇప్పుడు అదే జరిగింది. 'సరిగమ' సంస్థ ఇళయరాజాపై కేసు వేసింది. ఢిల్లీ కోర్టు నుంచి ఆర్డర్లు తెచ్చుకొంది. తమ ఆధీనంలో ఉన్న వందకు పైగా సినిమాలకు సంబంధించిన పాటల్ని ఎక్కడా వాడుకోవడానికి వీల్లేదని ఇళయరాజాపై ఆంక్షలు విధించేలా చేసింది. నిజంగా ఇళయరాజాకు ఇది పెద్ద షాకే.

ఇళయరాజా గొప్ప సంగీత దర్శకుడు. తరాలకు గుర్తుండిపోయే స్వరాలు అందించిన సంగీత మేధావి. ఆయన పాటలు ఓదార్పు, ఊరడింపు. ఇళయరాజా పాటంటే అభిమానులు పడిచచ్చిపోతారు. ఇదంతా ఓకే. కానీ.. ఇళయరాజా దగ్గర మా చెడ్డ అలవాటు ఒకటుంది. ఆయన పాటలు ఎవరైనా ఎక్కడైనా వాడితే ఆయనకు ఏమాత్రం నచ్చదు. ఆఖరికి ఆ పాట పాడిన ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం కచేరీ చేసినా -- ఇళయరాజా అనుమతి తీసుకోవాలి. లేదంటే ఆయనకు రైట్స్ రూపంలో కొంత మొత్తం చెల్లించాలి. పబ్బుల్లో కూడా ఇళయరాజా పాట అనుమతి లేకుండా పాడడం నిషిద్ధమే. ఓ సినిమాలో ఇళయరాజా పాటని రీమిక్స్ చేస్తే.. తప్పకుండా ఇళయరాజా అనుమతి తీసుకోవాలి. ఆయనకు కొంత చెల్లించాలి. ఇందులో ఎలాంటి ఇబ్బంది లేదు. సదరు పాటతో సినిమాకు ఏదో ఓ రూపంలో ఆదాయం వస్తుంది కాబట్టి స్వరకర్తకు కొంత మొత్తం ఇవ్వడంలో తప్పేం లేదు. కానీ... బ్యాక్ గ్రౌండ్ లో ఓ పాట వినిపించినా, బీజియం వాడినా, రేడియోలో, టీవీలో ఇళయరాజా పాత పాట కనిపించినా -- వినిపించినా దానికూడా ఇళయరాజా కాపీ రైట్ వేయడం చాలామంది నిర్మాతల్ని ఇబ్బంది కలిగించింది. అంతెందుకు... తన సినిమాలోని పాట మళ్లీ తానే వాడుకోవాల్సిన వచ్చినా, ఆ పాట ఇళయరాజాది అయితే సదరు నిర్మాత మళ్లీ ఇళయరాజా దగ్గరకు వెళ్లి అనుమతి తీసుకోవాల్సిందే. ఆడియో సంస్థలకు కూడా ఇదే కండీషన్. దాంతో నిర్మాతలు, ఆడియో కంపెనీ అధినేతలూ విసిగిపోయారు. అందుకే ఇప్పుడు కొంతమంది నిర్మాతలు 'సరిగమ' ఆడియో కంపెనీకి తమ సినిమాలకు సంబంధించిన పాటల హక్కుల్ని అమ్మేశారు. ఇప్పుడు ఆ పాటలు ఇళయరాజా వాడకుండా కండీషన్ పెట్టారు. ఎప్పుడైతే తన సినిమాల పాటలు సరిగమ చేతికి వెళ్లాయని తెలిసిందో.. అప్పుడే ఆ పాటలకు సంబంధించిన ప్రసార హక్కుల్ని పలు సంస్థలు ఇళయరాజా రాసి ఇవ్వడం సరిగమ దృష్టికి వెళ్లింది. దాంతో సరిగమ కోర్టుని ఆశ్రయించింది. ఇప్పుడు ఈ పాటల్ని సరిగమ అనుమతి లేకుండా ఎక్కడా వాడడానికి వీల్లేదు. ఆఖరికి ఇళయరాజా సైతం ఈ పాటల్ని వాడుకోవాలంటే 'సరిగమ' పర్మిషన్ తప్పని సరి. ఇది ఇళయరాజాకు మింగుడు పడని వ్యవహారమే. ఇళయరాజా కచ్చేరీల్లోనూ ఈ పాటలు వినిపించకూడదన్నది అతి ముఖ్యమైన కండీషన్.

ఇళయరాజాకు ఇప్పుడు కొత్తగా ఆస్తుల్ని కూడబెట్టాల్సిన అవసరం లేదు. తన పేరు కోసం పాకులాడాల్సిన అగత్యం లేదు. ఇళయరాజా పాట పాడుకోవడం, వినడం, తెరపై చూసుకోవడం అనేవి అరుదైన జ్ఞాపకాలు. ఆ అనుభూతుల్ని ఈతరం కూడా ఆస్వాదించాలి. అప్పుడే ఇళయరాజా పేరు, గౌరవం మరింత ఇనుమడిస్తాయి. తన పాట వాడుకోవడం తనకు గౌరవంలా భావించాలి ఇళయరాజా. అలాకాకుండా ప్రతీ పాటనీ రూపాయిలతో ముడి పెట్టి చూస్తే -- ఇలాంటి పరిణామాలే ఎదురవుతాయి.

# ఇష్టపడి చదవండి..లక్ష్యాన్ని సాధించండి..





**భారతీయ వెలుగు ఫిబ్రవరి 17**

విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకం ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండండి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, ఎగ్జామ్ ప్యాడ్స్, పరీక్ష సామాగ్రి పంపిణీ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని,దీ=ాంు రాష్ట్ర నాయకులు, న్యాయవాధీ,కోమటిరెడ్డి లక్ష్మినరసింహ రెడ్డి పదవతరగతి విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మహాలింగా పురం, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలోపదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి మరియు స్టడీ మెటీరియల్, పరీక్షా ప్యాడ్, పెన్నులను పంపిణీ చేశారు. మరియు ప్రైమరీ నుండీ 9వ తరగతి వరకు చదుతున్నా విద్యార్థులకు కూడ స్టేషనరి ,ఎగ్జామ్ ప్యాడ్స్ ,పంపిణి చేసీ ,

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మొదటి స్థానం సంపాదించిన విద్యార్థికి ఇంటర్మీడియట్ చదువు తన సొంత ఖర్చుతో చదివిపిస్తారని హామీ ఇవ్వడం జరిగింది,పదవ తరగతి విద్యార్థులందరికీ సొంత ఖర్చుతో అత్యంత విలువైన సమాచారంతో కూడిన స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులందరూ మొబైల్స్ ను దూరంగా ఉంచాలని, తల్లితండ్రులు సైతం ఎటువంటి పనులు చెప్పకుండా, పూర్తి సహకారం అందించాలని కోరారు. పదవ తరగతి ఫలితాల పైనే భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీత లక్ష్మి ,లెక్చరర్ ఫోరం అధ్యక్షులు వక్త,తిరుపతి రెడ్డి ,గ్రామ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి ఉపాధ్యాయులు,జే , పల్లవి ,అంజయ్య మాజీ ఎంపీటీసీ భవాని యాదగిరి గొల్ల మల్లేశం నరేందర్ రెడ్డి ,రామ్ చందర్ ,మల్లా రెడ్డి ,ఇంద్రసేనారెడ్డి రంజిత్ రెడ్డి శ్రావణ్ కుమార్ రెడ్డి,నరేష్ ,అనీల్,కరుణాకర్ రెడ్డి యూత్ సభ్యులు, పాఠశాల సిబ్బంది. పాల్గొన్నారు,ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ అనుమతి లేనిదే వసూలు చేయడం చట్టవిరుద్ధం!

**రెస్టారెంట్లు, హోటళ్ల బిల్లులో సర్వీస్ ఛార్జీని ఆటోమేటిక్గా కలపడం పై కేంద్ర వినియోగదారుల**



**రక్షణ ప్రాధికార సంస్థ (జజూూా) కఠిన ఆంక్షలు విధించింది. దీనిని చెల్లించమని కస్టమర్లను బలవంతం చేయడం లేదా సేవలను నిరాకరించడం చట్టరీత్యా నేరం. 2026 ప్రారంభంలో పలు రెస్టారెంట్లకు జరిమానాలు కూడా విధించారు. దీనిపై జీఎస్టీ విధించకూడదని కేంద్రం స్పష్టం చేసింది. ఒకవేళ బలవంతంగా వసూలు చేస్తే వినియోగదారులు 1915 నంబర్కు ఫిర్యాదు చేయవచ్చు.**

# కేసీఆర్‌ది ఏ జాతి అంటావా..

» ఇదే మా జాతి: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు
» కేసీఆర్‌ది ఏ జాతి, జాతిపిత ఎలా అవుతారని ఇటీవల రేవంత్ రెడ్డి వ్యాఖ్య
» మాది రాణీ రుద్రమ, సమ్మక్క-సారక్కల జాతి అన్న కేటీఆర్
» సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని ప్రశ్న



**భారతీయ వెలుగు హైదరాబాద్ ప్రతినిధి**
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి కొంతమంది విమర్శలు గుప్పిస్తున్నారని, ఆయన ఏ జాతికి జాతిపిత అని ఎద్దేవా చేస్తున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది రాణీ రుద్రమ, సమ్మక్క సారక్క, దొడ్డి కొమురయ్య వంటి తెలంగాణ మహాపురుషుల జాతి అని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు నిర్వహించారు.
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తాము ప్రతిపక్షంలోకి వచ్చాక కేసీఆర్‌ను తూలనాడుతూ కొంతమంది వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ జాతి గురించి అడుగుతున్నారని, కానీ తెలంగాణ మట్టితో మమేకమైన వారికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వారికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వారికి మాత్రమే జాతి అంటే ఏమిటో తెలుస్తుందని అన్నారు. కానీ సమైక్యాంధ్ర సంచులు మోసిన వారికి జాతి గురించి ఏం తెలుస్తుందని అన్నారు.
ఇటీవల ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్‌ది ఏ జాతి, ఎవరికి జాతిపిత అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తెలంగాణ వాదుల జాతి, తెలంగాణ ద్రోహుల జాతులు ఉన్నాయని అన్నారు.
"సమైక్యాంధ్రవాదుల సంచులు మోసే సన్నాసులకు జాతి తెలియదు. నీతి తెలియదు. లాఠీ దెబ్బలు తిన్నవారికి, జైళ్లకు వెళ్లిన వారికి, తుపాకీలకు ఎదురొడ్డి నిలబడ్డ వారికి జాతి అంటే, జాతి అస్థిత్వం అంటే ఏమిటో తెలుసు. ఉద్యమకారుల పైకి తుపాకులు తీసుకెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎలా తెలుస్తుంది. రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే ఆత్మాభిమానం అనేది ఎక్కడైనా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏమిటో, జాతి చరిత్ర అంటే ఏమిటో తెలుస్తుంది. కానీ జై తెలంగాణ నినాదం ఇవ్వడానికే భయపడేవారికి, తెలంగాణ సోయిలేని సన్నాసులకు జాతి విలువ ఎన్నటికీ తెలియదు" అని కేటీఆర్ ధ్వజమెత్తారు.
"కొందరు అడుగుతున్నారు నీది ఏ జాతి అని. ఏ జాతికి జాతి పిత అని అడుగుతున్నారు. వారికి నేను సమాధానం చెబుతున్నాను. ఏ జాతి అనే అల్పుడికి నేను చెబుతున్నాను. రాజ్యతంత్రం నడిపిన రుద్రమ జాతి మాది. జల్ జంగల్ జమీన్ అని కొట్లాడిన కొమురంభీం, అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క, సారక్క, కోటల మీద జెండా ఎగురవేసిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న, భూస్వాముల దోపిడి మీద కొట్లాడిన దొడ్డి కొమురయ్య, బరిలో బందూకు పట్టి దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ, సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ, సిపాయిల తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తుర్రెబాజ్ ఖాన్, ప్రాంతం వాడు మోసం చేస్తే ప్రాంతంలోనే ఉప్పుపాతర వేస్తామన్న కాళోజీ, నా తెలంగాణ కోటి రతనాల అన్న దాశరథి, విద్యార్థి అమరవీరుల జాతి మాది" అని కేటీఆర్ ఉద్ఘాటించారు.

# రీంనగర్ మేయర్ పీఠంను దక్కించుకున్న బీజేపీ

– కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి ఎనలేనిది
– బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కే గీత మూర్తి





**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 17:**
కరీంనగర్ మేయర్ పీఠంను బీజేపీ దక్కించుకోవడం పట్ల బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కే గీత మూర్తి హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ పట్టణ మేయర్ గా కొలగాని శ్రీనివాస్, ఉప మేయర్ గా సునీల్ రావు లను ఎన్నుకోవడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్, నేరేడ్ మెట్ లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ ఎస్, ఎంఐఎమ్ లు కలిసి ఎంత నాటకం చేసినా చివరికి మేయర్ పీఠం ను బీజేపీ గెల్చుకుందని గీతా మూర్తి పేర్కొన్నారు. ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి బీజేపీ పీఠాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేసిందని, కానీ ధర్మం మా వైపే ఉంది కాబట్టి బీజేపీ గెలిచిందని ఆమె అన్నారు.
2005 లో బండి సంజయ్ కుమార్ మొదటి సారి కరీంనగర్ లో కార్పొరేటర్ అయిన తర్వాత ప్రస్తుతం మేయర్ పీఠం బీజేపీ కైవసం చేసుకోవడం గొప్ప అనుభవం అని ఆమె చెప్పారు. గత నెల రోజుల నుండి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తాను కరీంనగర్ లోనే ఉండి పార్టీ విజయానికి దోహదం చేశారని ఆమె ఆనందం వ్యక్త పరిచారు. ఇక పై పట్టణ అభివృద్ధికి మేయర్, డిప్యూటీ మేయర్ లు పని చేస్తారని అన్నారు. ఎన్నికల క్యాంపెయిన్ లో హైదరాబాద్ నుండి, జిల్లాల నుండి బీజేపీ నేతలు, కార్యకర్తలు వచ్చి మున్సిపల్ ఎన్నికల్లో పని చేశారని తెలిపారు. కరీంనగర్ పట్టణ ఓటర్లకు, ప్రజలకు ఈ సందర్భంగా గీతా మూర్తి ధన్య వాదాలు తెలిపారు. గీతామూర్తి తో పాటు బీజేపీ నేతలు కరుణ శ్రీ, అంజలి దేవి, పద్మజా రెడ్డి, మన్నె శ్రీనివాస్, రాజి రెడ్డి, మల్లికార్జున, గోల్కొండ జిల్లా నుండి దశ రథ లక్ష్మీ, అరుణ, లక్ష్మీ తదితరులు దాదాపు 20 రోజులు కరీంనగర్ లో ఉండి ప్రచారం చేశారని ఆమె అన్నారు. అలాగే స్థానిక నేతలు సురేందర్ రెడ్డి, అరుణా రెడ్డి, డాక్టర్ సునీల్ మంగళం, సులోచన, సుమ, సురేశ్, శ్రీనివాస్ తదితరులు ప్రచారం లో సహాయం అందించారని గీతా మూర్తి పేర్కొన్నారు. కరీంనగర్ లో బీజేపీ విజయంతో జూన్ లో జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ కాషాయ జెండా ఎగుర వేస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

# సిద్ధార్థరెడ్డిని లొంగిపోవాలని సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు కావాలి జారీ..

▪ సుప్రీంకోర్టు తీర్పును స్పందించిన సినీ నటి ప్రత్యూష తల్లి
▪ తీర్పును స్వాగతిస్తున్నామని, కానీ పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని వ్యాఖ్య
▪ కూతురు మృతి చెందిన సమయంలో బెదిరింపులు వచ్చాయన్న ప్రత్యూష తల్లి



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
ఉన్నతస్థానానికి చేరుకోవాల్సిన తన కూతురు జీవితాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
తన కూతురు మృతి కేసులో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, కానీ తమకు పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని సినీ నటి ప్రత్యూష తల్లి సరోజినీదేవి అన్నారు. ప్రత్యూష మృతి కేసులో సిద్ధార్థరెడ్డిని లొంగిపోవాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు తీర్పుపై ఆమె స్పందిస్తూ, అతనికి సరైన శిక్ష పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.
తన కూతురు మృతి చెందిన సమయంలో తమకు బెదిరింపులు వచ్చాయని, కానీ ధైర్యంగా న్యాయస్థానంలో పోరాడామని అన్నారు. తన కూతురు ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని, ఆమెను చంపేశారని ఆరోపించారు. న్యాయం కోసం మొదటి నుంచి పోరాటం చేస్తున్నానని అన్నారు. ఉన్నతస్థానానికి చేరుకోవాల్సిన తన కూతురు జీవితాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు సిద్ధార్థరెడ్డి విదేశాల్లో ఉన్నాడని తెలిసిందని అన్నారు.
ఈ కేసును మొదట్లోనే అంతా తారుమారు చేశారని ఆరోపించారు. పోస్టుమార్టం నివేదికను కూడా ఆమె తప్పుబట్టారు. కానీ కొన్ని సాక్ష్యాలను సేకరించి పోరాటం ప్రారంభించానని అన్నారు. అప్పుడే సాక్ష్యాలు అన్నీ ఉండి ఉంటే నిందితులకు జీవితకాల శిక్ష తప్పకుండా పడేదని అన్నారు. కన్నతల్లిగా తాను ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను పక్కన పెట్టారని ఆరోపించారు. 24 ఏళ్లుగా ఒంటరిగా పోరాడుతూ నరకం అనుభవిస్తున్నానని, తమకూ ఎవరూ తోడుగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో షాక్

**– తప్పు చేసేవారు తప్పించుకోలేరు!**



ఎ ప్రభుత్వ పెద్దలైనా ఐఏఎస్ ఐపీఎస్ లైన తప్పులు చేస్తే శిక్షల నుండి తప్పించుకోలేరని న్యాయానికి ఒకే చట్టం ఉందని అది ఎవరిని వదలదని ప్రభుత్వాలు గమనించి అధికారులు ప్రజాప్రతినిధులకు దాసోహం అంటున్నారు వారికి ఉన్న విశేష అధికారులను పక్కనపెట్టి ప్రజా ప్రతినిధులకు జీ హుజూర్ అంటూ పనిచేస్తున్నారు. అధికారులు గుర్తుంచుకోవలసిన విషయం ప్రజా ప్రతినిధులు వస్తుంటారు పోతుంటారు. కానీ ఒక్కసారి ఉన్నత స్థాయి అధికారి 40 సంవత్సరాలు పదవి ఉంటుందని మర్చిపోతున్నారు. ఏది ప్రభుత్వం అధికారం వస్తే ఆ ప్రభుత్వానికి అధికారులు దాసోహంగా పనిచేస్తున్నారు. చట్టాలను తయారు చేసేది తామే అన్న విషయాలను మరిచిపోయి ప్రజా ప్రతినిధులకు గులాం గిరి చేస్తున్నారు.
వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు , గాలి జనార్ధన్ రెడ్డికి సంబంధించిన ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులలో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసుల నుంచి తన పేరును తొలగించాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్లను అత్యున్నత న్యాయస్థానం మంగళవారం కొట్టివేసింది. గతంలో తెలంగాణ హైకోర్టు ఆమె డిశ్చార్జ్ పిటిషన్లను తిరస్కరించగా, ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.
విచారణ సందర్భంగా ఆమె తరపు న్యాయవాదులు వాదిస్తూ.. కేవలం ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే తాను విధులు నిర్వహించానని, ఇందులో ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనం లేదని పేర్కొన్నారు. అయితే, సీబీఐ తరపు న్యాయవాదులు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. మైనింగ్ లీజుల కేటాయింపులో , క్విడ్ ప్రో కో వ్యవహారాల్లో శ్రీలక్ష్మి కీలక పాత్ర పోషించారని, నిబంధనలను ఉల్లంఘించారని కోర్టుకు వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం.. కేసు ఈ దశలో ఉన్నప్పుడు ఆమె పేరును తొలగించలేమని స్పష్టం చేసింది. సీబీఐ మోపిన అభియోగాల్లో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించిన కోర్టు, ట్రయల్ కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది.
ఈ తీర్పుతో శ్రీలక్ష్మి ఇప్పుడు సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఓబులాపురం గనుల కేసులో నిందితులందరికీ జైలు శిక్ష ఖరారు అయింది. ఒక్క శ్రీలక్ష్మి గతంలో హైకోర్టు నుంచి డిశ్చార్జ్ ఉత్తర్వులు తెచ్చుకున్నందున ఆమెపై విచారణ జరపలేదు. ఇప్పుడు ఆ ఉత్తర్వులను కొట్టివేసినందున.. ఆమెకు కూడా శిక్ష ఖరారు కావడం ఖాయమని భావిస్తున్నారు. ఈ కేసుల కారణంగా గతంలో ఆమె చాలా కాలం జైల్లో ఉన్నారు. అయినా ఏపీలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ తెలంగాణ నుంచి.. ఏపీకి వచ్చారు. జగన్ ప్రభుత్వం మరిన్ని అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆమెకు పోస్టింగ్ దక్కలేదు.

# నల్ల పోచమ్మ ఆలయంలో నవగ్రహ హోమం, అన్నదానం



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 17,**
అమావాస్య సందర్భంగా, కోటి రాణి పార్క్ సమీపంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మంగళవారం శాంతి, సమాజ శ్రేయస్సు కోసం దైవిక ఆశీస్సులు కోరుతూ పవిత్రమైన నవగ్రహ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, ఆలయ కమిటీతో కలిసి, ఆలయంలో ఉన్న భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రభు బిరాదార్, గోవర్ధన్ లాల్, సునీల్, రవి కుమార్, ప్రవీణ్ యాదవ్, రామేశ్వర్ మిశ్రా, వీరేందర్ అవస్థి, నరేష్, ప్రముఖ సభ్యులు భక్తులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
భక్తులు, సమాజ సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో జరిగింది.

# ఘనంగా.. కెసిఆర్ జన్మదిన వేడుకలు

– ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ విభాగం





**భారతీయ వెలుగు,వరంగల్, ఫిబ్రవరి 17**
వరంగల్ ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో.. బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని, మంగళవారం బిఆర్ఎస్ లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది గుర్రాల వినోద్ కుమార్ నేతృత్వం లో హనుమకొండ లోని బిఆర్ఎస్ లీగల్ సెల్ కార్యాలయంలో.న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్ లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ లాంగ్ లివ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ జనార్దన్ గౌడ్ గణేష్ రంజిత్ పత్రిక ముఖంగా గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో బిఆర్ఎస్ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ గోకికర్ శివరాజ్ సీనియర్ న్యాయవాదులు, సహోదర్ రెడ్డి,తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్,వద్ది రాజ్ గణేష్,శ్యామ్ సుందర్ రావు, సోమేశ్వర్ రావు, చింతం సదానందం, ములుగూరి రంజిత్, నబి, వసంత్, వెంకటేశ్వర్ రావు బి, సిద్ధం యుగేందర్, వెంకట రమణ,శ్రీరాం కిరణ్, వెనుపటేల్, నాయిని రవి,శ్రీ రామ్,కొండయ్య, ఎలామాద్రి రవి,అనిల్ నాయక్, రమేష్, నాగరాజు తది తర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కోటప్పకొండలో మద్యం అమ్మిన హోంగార్డు కోటిని సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు..




మద్యం దుకాణం ఏర్పాటు చేసి విక్రయించడంలో మరో కానిస్టేబుల్ ప్రమేయం కూడా ఉన్నట్లు సమాచారం..కోటప్పకొండలో మద్యం అమ్మకాలు చేపట్టినవారిలో ఎంతమంది పోలీసులు ప్రమేయం ఉందొ అనే కోణంలో విచారిస్తున్న ఉన్నతాధికారులు..

# మంటల్లో కాలిపోయిన బైకు.



**భారతీయ వెలుగు/ ఎస్. పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా/ పొదలకూరు.ఫిబ్రవరి 17.**
నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామంలో గుడిపాటి రమణయ్య ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు బైకుకు నిప్పంటించారు. రెండు రోజుల క్రితం ఇంటి గేటుకు కరెంట్ వైర్ తగిలించిన ఘటనతో కుటుంబం భయాందోళనలో ఉంది. తమపై కుట్ర జరుగుతోందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# గురుకులాల్లో ఉమ్మడి ప్రవేశ పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

– జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి:17,**
తెలంగాణ సాంఘీక సంక్షేమ, తెలంగాణ గిరిజన సంక్షేమ, తెలంగాణ మహాత్మ జ్యోతిబా పూలే సంక్షేమ, తెలంగాణ గురుకులాలో 5వ,6వ,7వ,8వ, 9వ, తరగతులలో ప్రవేశం పొందడానికి తేదీ. 22/2/2026 నాడు ఉదయం 11:గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు 21 పరక్ష కేంద్రాలలో 9.తెలంగాణ సాంఘీక సంక్షేమ పాఠశాలలో 6 మహాత్మ జ్యోతిబా పూలే సంక్షేమ పాఠశాలలో, 4 గిరిజన సంక్షేమ పాఠశాలలో 2 గురుకుల పాఠశాల ల యందు పరీక్ష నిర్వహించ బడును. ఈ పరీక్షకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 8000ల మంది విద్యార్థిని, విద్యార్థులు హజరు కాబోతున్నారు. ఈ పరీక్షకు సంబందించిన హల్ టికెట్స్ టీజీఎస్ డబ్ల్యూ ఆర్ఈఐఎస్ వెబ్ సైట్ లో " అందు బాటులో ఉంచడం జరిగింది. కావున హల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోగలరు. పరీక్ష కేంద్రానికి గంటముందు చేరుకోవాలి. మిగతా సమాచారం కోసం హాల్ టికెట్స్ లొ పొందుపరిచిన ప్రిన్సిపాల్ టి.థామస్ రెడ్డి ఫోన్ నెంబర్ 9704550225 ను సంప్రదించగలరు అని తెలిపారు.
"జిల్లా పౌర సరఫరాల" ఉచిత బియ్యం అక్రమ తరలింపును, వేలం వేస్తాము...
వికారాబాద్ జిల్లాలో అక్రమంగా పీడీఎస్ బియ్యమును తరలిస్తున్న వారిపై 6ఏ కేసులు నమోదు చేసి బియ్యమును స్వాధీనం చేసుకున్నట్లు. స్వాధీనం పరుచుకున్న బియ్యాన్ని మండల స్టాక్ పాయింట్ వికారాబాద్ లో 68.05 క్వింటాళ్లు, మండల స్టాక్ పాయింట్ పరిగిలో 86.50 క్వింటాళ్లు తాండూరులో 261.20 క్వింటాళ్లు, కొడంగల్ లో 167.15 క్వింటాళ్లు మొత్తం 582.90 క్వింటాళ్ల బియ్యాన్ని బహిరంగ వేలం వేయుటకు నిర్ణయిందామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వికారాబాద్ తెలిపారు.
ఆసక్తి గల వారు పేరు నమోదు చేసుకుని బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు. బహిరంగ వేలం ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వేలంలో పాల్గొనే బిడ్డర్లు డీసీఎస్ ఓ, వికారాబాద్ పేరుతో రూ.1,00,000/- ఈఎండీ చెల్లించి, రసీదు పొందాలని పాల్గొనే వారు తమను సంప్రదించాలని కోరారు.

# నిజాయితీగల జర్నలిజం ఏమైంది...!?

» ప్రజాప్రతినిధుల చేతిలో బంధి అయ్యిందా.....!?
» ప్రజలకి అధికారుల వద్ద న్యాయంజరకపోతే
» నాటి నిలదీసే జర్నలిజం ఎక్కడ.....?




**భారతీయ వెలుగు ప్రత్యేక ప్రతినిధి**
ప్రజలకి న్యాయం చేయాల్సిన అధికారులు ప్రజా ప్రతినిధులు లే అన్యాయం చేస్తూ వుంటే ఎవరిని సంప్రదించాలి...? మాకు దిక్కెవరు...? ఒకప్పుడు జర్నలిస్టుల దగ్గరికి వెళ్ళితే న్యాయం జరిగేది అనేది ఒక నమ్మకం ఉండేది కానీ ఇప్పుడు అది ప్రజాప్రతినిధుల చేతిలో... అవినీతి అక్రమార్కుల ముసుగులో కోరుక్కుపోయిందా...? నిజాయితీ గల అధికారులు లేరు...నాయకులు లేరు అంతా డబ్బు మయం....అయితే వీళ్ళని నిలదీసేన జర్నలిజం ఎక్కడ...?
ప్రజల ఆరోపణ ఒకప్పుడు నేను ఒక భారతీయ పౌరుడిని అని చెప్పుకోవడానికి గర్వం గా వుండేది...కానీ ఇప్పుడు ఎటు చూసిన...అవినీతి..రాజకీయ ముసుగులో కోట్ల అవినీతి...ప్రజా ధనాన్ని జీతాలు గా తీసుకుంటున్న అధికారులు..ప్రజలకి సరైనటవంటి సేవలందించక లంచాల మత్తులో తేలియాడుతూ..ప్రజలకి అనేకరకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు...సిగ్గుందా అసలు మీరు తీసుకొనే జీతం మీరు కర్చు చేసే డబ్బులు అంతా ప్రజల సొమ్మే....కాదంటారా...? మనిషి నూటికి 90% కర్చుపెట్టేది...విద్య ,వైద్యం కోసమే...కాదంటారా....? అందులోనూ అవినీతే...విద్య, వైద్యం లోనూ కోట్ల రూపాయల ప్రజల వద్ద కొల్లగొడుతున్నారు....కాదంటారా...? ప్రజా ప్రతినిదులు నాయకులు విషయానికి వస్తె మన దౌర్భాగ్యం ఏంటంటే లచ్చా పనులు చేస్తూ,కుంభకోణాలు చేస్తూ....భినామీల పేర్ల తో కోట్లు రూపాయల ప్రజా ధనాన్ని ప్రక్క త్రోవ పట్టిస్తున్నారు....? వీళ్ళు మనకు నాయకులా..? ప్రజల పట్ల సమాజం పట్ల కనీస అవగాహన లేని ప్రజా ప్రతినిధులుకి నాయకులకి మనం ఎన్నుకొని ఓట్లు వేసి గెలిపిస్తే.... ఓట్లు సమయం లో పిచ్చి కుక్కకంటే హీనంగా కాళ్ళు వెళ్ళ పడి తీరా ఓట్లు వేసిన తరువాత....నాయకులు అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలకి సమస్య వస్తె మా నాయకుడు వున్నాడు అని ..నాయకుడి వద్ద కి వెళితే ఎవరు మీరు ఏ పంచాయితీ చూద్దాం లే తొందర పడితే పనులవ్వవు నిధులు వుండాలి కదా ఇలాంటివి ప్రజలు వినవల్సిన పరిస్థితి.... వీళ్ళ అయ్య జాగీర ప్రజల సొమ్ముతో విలాస వంతమైన బంగ్లలాలో వుంటు కోట్ల ప్రజల ధనాన్ని ప్రక్క త్రోవ పట్టించి ...ప్రజల కి కనీస అవసరాలు తీర్చలేని ...దౌర్భాగ్య స్థితిలో ప్రజా ప్రతినిధులు,నాయకులు వున్నారు అనటానికి సిగ్గు చేటు గా వుంది....ఇక మీడియా విషయానికి...వస్తె ప్రజలకి అధికారులు,ప్రజా ప్రతినిధులు వద్ద న్యాయం జరగకపోతే...నేరు గా మీడియా నీ ప్రజలు సంప్రదిస్తే...కొంత మంది జర్నలిజం ముసుగులో ఉన్న చిడపురుగులు...ప్రజల వద్ద విషయన్ని తెలుసుకొని సంబంధిత అధికారుల తో...ప్రజా ప్రతినిధులు తో ఏకమై ముడుపులకు కక్కుర్తి పడి ప్రజల సమస్యలను ప్రక్క దారి పట్టించి... అటు నాయకులకి,ఇటు అధికారులకి వత్తాసు పలుకుతున్నారు....ఇది ఇలా ఉంటే నిజాయితీ గల కొంతమంది విలేకరులు ప్రజల సమస్యలను గుర్తించి ప్రజా ప్రతినిధుల కు,నాయకులకు,అధికారులకు ప్రశ్నిస్తే తిరిగి రాజకీయ అండతో నిజాయితీగా గల విలేకరుల పై దాడి చేయటం,వారి పైన తప్పుడు ఆరోపణలు చేసి కేసులు పెట్టటం,కొంత మందిని హత మార్చటానికి కూడా వెనుకాడటం లేదు....అసలు ఎం జరుగుతుంది...చివరికి మీడియా ద్వారా కూడా మాకు న్యాయం జరిగే సమయానికి వాళ్ళ కలానికి అడ్డుపడుతున్నారు.....ఇదెక్కడి న్యాయం ఇదెక్కడి ప్రజాస్వామ్యం..... ప్రజా సేవ ముసుగులో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన నాయకులకు,అధికారులకి ఎదిరించే యువతి యువకులు రావాలి ...అవినీతిని అంత మొందించలి..ప్రజలకి న్యాయం చేయాలి ...అలాంటి ప్రజలకి నిజాయితీ గల జర్నలిస్ట్ ల సహకారం కావాలి......
నిజాన్ని నిర్భయంగా రాయగలిగే దమ్మున్న వాళ్ళు మాత్రమే జర్నలిజం ఫ్లాట్ ఫామ్ కి రండి..అంతే కానీ నాయకులకు అధికారులకి వత్తాసు పలుకుతూ ముడుపులకు కక్కుర్తి పడి వార్తలు రాసేవాళ్ళు దేశ ద్రోహుల తో సమానం ఇప్పటికైనా నైతిక విలువలు పాటించండి.... జర్నలిజాన్ని కాపాడండి.

## మ్యాపింగ్ ప్రక్రియ పక్కడ్భందిగా నిర్వహించాలి

– కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:17,**
ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.





మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓలు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా ప్రక్రియ పూర్తి చేయాలనితెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తుల ను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్డీఓ వాసుచంద్ర, ఎన్నికల సూపరింటెంట్ నేమత్ అలి, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి

– మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 17:**
కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. మంగళవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులు సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.
మామిడి సోమయ్య మంత్రితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో గత పదేండ్లు చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగిందని,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మీడియా సంస్థలకు ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తున్నారని, ఎంపానల్ కాని ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అమిగతా పత్రికలకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని, ఎంపానల్మెంట్ అనేది కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్మెంట్లకే అని ఆయన మంత్రికి వివరించారు.
ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయాలని,అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, నాయకులు హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో- కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్ తదితరులున్నారు.

## నులిపురుగులు నివారణే ప్రధాన ధ్యేయం కలెక్టర్ కృతిక శుక్లా

– విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న కలెక్టర్



**భారతీయ వెలుగు ప్రతినిధి**
నులిపురుగులు బాలలను శక్తి హీను లుగా మారుస్తాయి. అన్నివిధాలా ఆరో గ్యాన్ని క్షీణింపజేస్తాయి. వాటి నివారణే ప్రధాన ధ్యేయంగా జిల్లాలో వినుకొండలో డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన డీవార్మింగ్ డే కార్యక్రమమును జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ప్రారంభించారు . 1-19 ఏళ్ల వయసు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు ఎక్కువగా మట్టిలో ఆడుకో వడం, చేతులు పరిశుభ్రం చేసుకోకపోవ డంతో ఈ పురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీంతో ఆరోగ్యం క్షీణిస్తుంది. 50 శాతానికి పైగా చిన్నారులు ఏదొక రకం నులిపు రుగుల బారిన పడి రక్తహీనతకు, అనారోగ్యానికి గురవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి కావున, జిల్లాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరూ ఆల్బెంజోల్ మాత్రలను తీసుకొని ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరారు.మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అల్బెండజోల్ మాత్ర తీసుకోవాలని, 1 నుంచి 5 ఏళ్లలోపు ఉన్న వారికి సగం మాత్ర గ్లాసు నీటిలో కరిగించి తాగించాలి. 6 నుంచి 19 ఏళ్లలోపు వారు ఒక్క మాత్రను మింగాలి. మధ్యాహ్నం భోజనమైన అరగంట తర్వాత ఈ మాత్రలు వేసుకోవాలని సూచించినారు.
డాక్టర్. బి .రవి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, మాట్లాడుతూ ఈ వ్యాధి వలన కలిగే అనారోగ్యాలను తెలియజేసినారు ముఖ్యంగా పిల్లలలో ఈ నులిపురుగుల వలన రక్తహీనత, నీరసం, ఆయాసం, ఎదుగుదల లోపించడం, మల మూత్ర విసర్జన ప్రదేశాల్లో దురద, చర్మంపై ఎర్రని దద్దులు, దురదరావడం, బరువు తగ్గడం, పోషకాహార లోపం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడడం, జ్వరం, తలనొప్పి ఉండడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు వీటి ద్వారా కలు గుతాయి. నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు భోజనానికి ముందు, ఆటలు ఆడిన తర్వాత, మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి చేసుకోవాలని తెలియజేసినారు జిల్లాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరూ ఆల్బెంజోల్ మాత్రలను తీసుకొని 100% లక్ష్యాలను పూర్తిగా సాధించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

– వికారాబాద్ కోర్టులో సంచలన తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి
– జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:17,**
వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య, అత్యాచారం కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడిస్తూ, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమామిడి గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం కాగా, తిమ్మాపురం మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వికారాబాద్ టౌన్ ఎస్ఐ అనిత క్రైమ్ నంబర్ 30/2024 కింద ఐపిసి సెక్షన్లు 302, 376, 379, 404, 201 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు భాదితురాలు చేవెళ్ళ గ్రామానికి చెందిన ఎర్రోల్ల అనుసుజగా గుర్తించినారు.సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన తలారి బాబు (అలియాస్ అవుసుపల్లి బాబు), 32 ఏళ్లు అని గుర్తించి అరెస్ట్ చేసి, పక్కా ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన సిహెచ్. చంద్ర కిషోర్ ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, వికారాబాద్ నిందితుడిపై నేరం రుజువు కావడంతో సెక్షన్ 302 ఐపీసీ హత్య కింద జీవితకాల కారాగార శిక్ష, రూ.5,000/- జరిమానా, సెక్షన్ 201ఆధారాల చెరిపివేత కింద 7 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000/- జరిమానా, అలాగే సెక్షన్ 404 ఐపీసీ, సొత్తు అపహరణ కింద 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులు ఏ.అంజనేయులు, టి. శ్రీను, ఏ. నాగరాజు, బి.భీమ్ కుమార్ అప్పటి వికారాబాద్ ఇన్స్పెక్టర్లు, ప్రస్తుత ఎస్ హెచ్ఓ కె. రఘు కుమార్ లను జిల్లా ఎస్పీ అభినందించారు, కోర్టులో బలమైన వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్ ని, సాక్ష్యాధారాల సమర్పణలో విశేష కృషి చేసిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎల్. నరేందర్ ఎఎస్ ఐ, జి. మాణిక్ ప్రభు, లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్ లను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## అర్ధరాత్రి కేవలం 2 గంటల సమయంలో 17,19,482 ఓట్లు వేశారు...!?

2024 ఏపీ ఎన్నికల ఫలితాల పై అనుమానాలు 8 గంటల్లో నమోదు అవ్వాల్సిన ఓట్లు కేవలం 2 గంటల్లో ఎలా నమోదయ్యాయి? గత ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెనుక కుట్ర కోణం ఉందంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్న పలు రాజకీయ విశ్లేషకులు ఎన్నికల రోజు ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన పోలింగ్ శాతం అర్ధరాత్రి వేళ ఒక్కసారిగా పెరగడం, కేంద్ర , రాష్ట్ర ఎన్నికల సంఘాల పోలింగ్ శాతానికి పొంతన లేకపోవడం పలు సందేహాలకు దారి తీస్తుందని ఆరోపణలు మే 13వ తేదీ 2024 నాడు సాయంత్రం 5 గంటల వరకు 68.04% పోలింగ్ నమోదైందని, ఇంకా పెద్ద సంఖ్యలో ఓటర్లు క్యూ లైన్లో వేచి ఉన్నారని ప్రకటించిన ఏపీ సీఈవో
అదే రోజు రాత్రి 8 గంటలకు పోలింగ్ శాతం 68.12% గా నమోదైందని, 11:45 గంటలకు 76.50% పోలింగ్ శాతం నమోదైందని ప్రకటన మే 17వ తేదీన పూర్తి పోలింగ్ శాతం 80.66% నమోదైందని, పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో కలిపి 81.86% పోలింగ్ నమోదైందని అధికారిక ప్రకటన విడుదల చేసిన ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం కానీ కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం ఏపీ పోలింగ్ శాతం 81.79% ఉండడం సందేహాలకు దారి తీస్తుందని ఆరోపణలు అయితే మే 13వ తేదీన సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పోలింగ్ శాతం 0.08% మాత్రమే పెరగడం, 8 గంటల నుండి 11:45 గంటల వరకు పోలింగ్ శాతం




ఒకేసారి 76.50% నికి పెరగడం, అంటే 5 గంటల నుండి 11:45 గంటల వరకు దాదాపు 8.38% పెరగడంపై తలెత్తుతున్న అనుమానాలు రాత్రి 11:45 గంటల తర్వాత కూడా 3,500 పోలింగ్ బూత్లలో ఇంకా పోలింగ్ కొనసాగుతుందని, ఆ బూత్లలో 4.16% ఓటింగ్ నమోదైందని, దీంతో మొత్తం పోలింగ్ శాతం 80.66% నమోదైందని ప్రకటించిన ఏపీ సీఈవో మే 14వ తేదీన ప్రెస్ మీట్ పెట్టి అర్ధరాత్రి 2 గంటలకు చివరి ఓటు నమోదైందని తెలిపిన సీఈవో సీఈవో ప్రకటించిన లెక్కల ప్రకారం పోలింగ్ రోజు రాత్రి 11:45 గంటల నుండి అర్ధరాత్రి 2 గంటల వరకు, అంటే 2 గంటల 15 నిమిషాల వ్యవధిలో, 3,500 బూత్లలో 17,19,482 ఓట్లు నమోదవ్వడం గమనార్హం 3,500 బూత్లలో 17,19,482 ఓట్లు నమోదు అవ్వాలంటే, సగటున ఒక్క బూత్లో 491 ఓట్లు నమోదవ్వాలి, నిమిషానికి ఒక్క ఓటు వేసినా అన్ని ఓట్లు వేయడానికి 8 గంటలు పట్టాలి కానీ 2 గంటల్లో అన్ని ఓట్లు ఎలా నమోదయ్యాయి అనేది ప్రశ్నార్థకం ఎన్నికల సంఘం లెక్కల ఆధారంగా, రాత్రి 11:45 గంటల తర్వాత ప్రతీ పోలింగ్ బూత్ ఎదుట 100 నుండి 135 ఓటర్లు వేచి ఉండాలి, అదే నిజమైతే ఒక్క బూత్లో 491 ఓట్లు ఎలా నమోదయ్యాయి? ఒకవేళ నిజంగానే 2 గంటల్లో ఒక్క బూత్లో 491 ఓట్లు నమోదైతే, ఒక్క నిమిషానికి 3.6 ఓట్లు నమోదవ్వాలి, అంటే ఓటర్ గుర్తింపు ధృవీకరణ లాంటి, వేలు ముద్ర వేయడం, వేలుకి ఇంక్ పెట్టడం, ఓటు వేయడం ఇవన్నీ కేవలం 20 సెకన్లలో పూర్తి అవ్వాలి, అది ఎలా సాధ్యం? ఈ లెక్కల గురించి ఆధారాలు ఎన్నికల సంఘం వద్ద ఉన్నాయా? ఒకవేళ వారు చెప్పిన లెక్కలు నిజమైతే అర్ధరాత్రి ఓట్లు వేసిన 17,19,482 ఓటర్లు క్యూ లైన్లో వేచి ఉన్న వీడియోలు బయటపెట్టేందుకు ఎన్నికల సంఘం సిద్ధమా అని ప్రశ్నిస్తున్న విశ్లేషకులు మే 13వ తేదీన రాత్రి 11:45 గంటలకు ఉన్న 76.50% పోలింగ్ శాతం, మే 17వ తేదీన అది ఏపీ సీఈవో పూర్తి పోలింగ్ శాతం 81.66% అని చెప్పడం, కేంద్ర ఎన్నికల సంఘం 80.66% అని ప్రకటించడంతో తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్న రాజకీయ నిపుణులు ఇదంతా చూస్తే 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఖచ్చితంగా గందరగోళం నెలకొందని, భవిష్యత్తులో ఎన్నికల సంఘం ఈ అంశంపై సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్న విశ్లేషకులు

## శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతరలో ముఖ్య అతిథిగా హాజరైన భీమ్ భరత్

### షాబాద్ మండల రిపోర్టర్ కీర్తి శేషులు కడుమూరు రాములు వారి సంస్మరణ సభ లో పాల్గొన్నారు చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జీ

భారతీయ వెలుగు న్యూస్
ఫిబ్రవరి 17 షాబాద్

షాబాద్ మండలం లింగ రెడ్డి గూడ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా నేడు శ్రీ మల్లిఖర్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్.దాని తర్వాత ఎమ్ స్ గార్డెన్ లో హైదరాబాద్ పత్రిక సంఘం ఆధ్వర్యంలో నిర్వచించిన కీర్తి శేషులు ఆంధ్రప్రభ





రిపోర్టర్ రాములు సంస్మరణ సభ లో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు . వారి చేసిన సేవలు గుర్తు చేశారు. ఎల్లవేళల వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ కొంత ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమాలలో వీరితో పాటుగా పాల్గొన్న, జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, చెన్నయ్య, హోప్ ఫౌండేషన్ కొండ విజయ్, సీనియర్ రిపోర్టర్లు, టీయుడబ్లు జిల్లా అధ్యక్షుడు సలీం, కార్యదర్శి యాదయ్య, స్థానిక రిపోర్టర్లు రామచంద్రయ్య, రమేష్, రఘు, శ్రీనివాస్, షాబాద్ సర్పంచ్ అశోక్ , ఉప సర్పంచ్ రాహుల్ సెట్ సర్పంచ్ నర్సింలు , మండల అధ్యకులు చంద్ర శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి , బందయ్య , బాలరాజు , మద్దూరి మల్లేష్ , విష్ణు వర్ధన్ రెడ్డి , అన్ని మండలాల రిపోర్టర్ లు , చేవెళ్ళ అసెంబ్లీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట రెడ్డి , మాజీ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాల కృష్ణ రెడ్డి, ఆలయ నిర్వాహకులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, ఫిబ్రవరి 17
(భారతీయ వెలుగు న్యూస్):

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కృషి చేసి చావుకి ఎదురెల్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ జాతివిత కెసిఆర్



అని కొనియాడారు. సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే క్రమంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో శిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి
మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్ మాదూరి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ నాయకులు నలుమాచు రామకృష్ణ గొల్లపల్లి శ్రావణ్ కుమార్ మంద నరసయ్య మహమ్మద్ అజ్జు కోమల రాజేశం జహీర్ సిపల్లి గంగయ్య లోక రాజేశ్వర్ రెడ్డి బైరి కన్నయ్య బిసవేని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో తెలంగాణ మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి
ప్రతినిధి ఫిబ్రవరి 18

కూకట్పల్లి నియోజకవర్గం లో చంద్రశేఖర్ రావు 72వ జన్మదినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు మాట్లాడుతూ... “తెలంగాణ రాష్ట్రం సాధ్యమయ్యేలా ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహానేత కెసిఆర్. రాష్ట్ర



అభివృద్ధి, సంక్షేమం కోసం ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ మేలు చేశాయి. ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు అమలు చేసి వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. మహిళల సాధికారత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని పేర్కొన్నారు. అలాగే కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మదీనాగూడ రవి యాదవ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసారు.
ఈ కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ నాయకులు, మహిళ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుంది

భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి
ప్రతినిధి ఫిబ్రవరి 18

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 250 కుట్టుమిషన్లను ఆయన మంగళవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో స్థానిక నాయకులతో కలిసి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని వారికోసం ప్రత్యేక పథకాలను



ప్రవేశపెడుతుందన్నారు. జనాభాలో సగమైన మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం అభివృద్ధి చెందినట్లేనని రమేష్ అన్నారు ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వశీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు వాటిని సద్వినియోగపరుచుకుని వేగంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎంఓ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుంది

భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి
ప్రతినిధి ఫిబ్రవరి 18

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 250 కుట్టుమిషన్లను ఆయన మంగళవారం మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో స్థానిక నాయకులతో కలిసి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతను దృష్టిలో పెట్టుకొని వారికోసం ప్రత్యేక పథకాలను



ప్రవేశపెడుతుందన్నారు. జనాభాలో సగమైన మహిళలు ఆర్థికంగా బలపడితే సమాజం అభివృద్ధి చెందినట్లేనని రమేష్ అన్నారు ఇదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వశీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు వాటిని సద్వినియోగపరుచుకుని వేగంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎంఓ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ధిక్కరణ కేసులో మెదక్ కలెక్టర్‌కు జైలు శిక్ష

హైదరాబాద్: కోర్టు ధిక్కరణ కేసులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌కు జైలుశిక్ష పడింది. ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనకు హైకోర్టు



ఆరు నెలల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. అనంతరం తీర్పు అమలును నాలుగు వారాలపాటు నిలిపివేసింది. అప్పీలు చేసుకునేందుకు కలెక్టర్‌కు నాలుగు వారాల గడువు ఇచ్చింది. ఓ భూవివాదం కేసులో గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను కలెక్టర్ పట్టించుకోలేదని ఆరోపిస్తూ మెదక్ జిల్లా బోనాల్ గ్రామానికి చెందిన లక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది.

# జెఈఈ 2026 ఫలితాలలో సివోఇ అలుగునూర్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

### అడ్వాన్స్ కు అర్హత సాదించిన విద్యార్థులను అభినందించిన జోనల్ అదికారి ప్రత్యూష

కరీంనగర్(భారతీయ వెలుగు న్యూస్):
ఆల్ ఇండియా జెఈఈ 2026 మెయిన్స్ సేషన్-× ఫలితాలలో అల్గునూర్ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (సివొఇ) సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ విద్యార్థినులు అద్భుత ప్రతిభను కనబరిచారు.
యస్.నందిని -90.88 పర్సంటైల్, పి.సాహితి 88.63 పర్సంటైల్. కె.అభినవ -85.40 పర్సంటైల్, కె.నందిని -82.02 పర్సంటైల్, బి.నితీష-80.32 పర్సంటైల్ ను సాదించారు. మొత్తం 39 విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థినులు జెఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాదించడం జరిదింది. మాథ్స్ 98.71. ఫిజిక్స్ లో 83.35, కెమిస్ట్రీలో 94-80 పర్సంటైల్ గా




స్కోర్ సాదించినారు. మిగిలిన విద్యార్థులు 60 పర్సంటైల్ పైగా సాదించడం జర్గింది.
ఈ సందర్బంగా జోనల్ అఅధికారి ప్రిన్సిపల్ ప్రత్యూష గారు, వైస్ ప్రిన్సిపల్ మాదవి కళాశాల విద్యార్థినులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.

## సిబ్బంది ఐదుగురు,విధులకు వచ్చేది మాత్రం ఒక్కరే?

**-డిండి మత్స్యశాఖ కార్యాలయంపై అధికారుల నిర్లక్ష్యం.**
**-ఎఫ్డిఓ అండదండలతో సిబ్బంది ఆడిందే ఆట,పాడిందే పాట.**
**-ప్రభుత్వ పథకాలు,సర్టిఫికెట్లు, ఇతర పరిపాలన పనులపై ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్యకారులు.**
**-విధులకు హాజరు కాని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**
**-కార్యాలయం,సిబ్బంది సక్రమంగా పనిచేసేలా తక్షణమే చర్యలు చేపట్టాలి:- డిండి 11వ వార్డు మెంబర్,మత్స్యకారుడు అమృత్ ముదిరాజ్ డిమాండ్.**

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 17:
డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు పరిధిలో మత్స్య శాఖ కార్యాలయంలో ఐదుగురు సిబ్బంది ఉన్నప్పటికీ,ప్రస్తుతం ఒక్కరే విధులకు హాజరవడం చాలా బాధాకరమని డిండి 11వ



వార్డు సభ్యుడు అమృత్ ముదిరాజ్ మంగళవారం ప్రకటనలో మండిపడ్డారు.
సిబ్బంది విధులకు రాకపోవడం వల్ల మత్స్యకారులకు అందాల్సిన ప్రభుత్వ సేవలు,పథకాల అమలు, సర్టిఫికెట్లు,ఇతర పరిపాలనా పనులు మత్స్యకారులకు ఆలస్యం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యాలయంలో సిబ్బంది, అధికారులు అందుబాటులో లేక మత్స్యకారులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఎఫ్డిఓ అండదండలతో సిబ్బంది ఆడిందే ఆట,పాడిందే పాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని,కార్యాలయం సక్రమంగా పనిచేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని అమృత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సదస్సు.





భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 17.2026:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల హిస్టరీ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు ను నిర్వహించారు. ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఆర్థిక సహకారం తో డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ విభాగం ఏర్పాటుచేసిన “ఐరన్ మెన్స్ విజనరీ లీడర్షిప్, లిబరేషన్ ఆఫ్ హైదరాబాద్ రెండు రోజుల జాతీయ సదస్సు తేదీ 17-02-2026 నుండి 18-02-2026 వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల సెమినార్ హాల్ నందు ప్రారంభించారు.ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ అడపా సత్యనారాయణ ఉస్మానియా యూనివర్సిటీ, ప్రొఫెసర్ దయాకర్ రావు కాకతీయ యూనివర్సిటీ పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రొఫెసర్ జయ కిషన్ , ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు మరియు సంస్థానాల ఏకీకృతం గురించి వివరించడం జరిగింది. విచ్చేసిన ముఖ్య అతిధులు స్వాతంత్ర ఉద్యమం మరియు తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనం అయ్యే అంశాల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. ఈ సెమినార్కు విచ్చేసిన వివిధ కళాశాలల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు సెమినార్లో వారి యొక్క పరిశోధన పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సెమినార్ యొక్క ప్రాముఖ్యతను మరియు సెమినార్ యొక్క అంశాల గురించి కోఆర్డినేటర్ డాక్టర్ కే రాజయ్య , డిపార్ట్మెంట్ అఫ్ హిస్టరీ వారు సవివరంగా తెలపడం జరిగింది.
ఈ సెమినార్ యందు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్, మంచిర్యాల డిగ్రీ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## శభాష్ యాదన్న-సీఎం రేవంత్ రెడ్డి

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 17 చేవెళ్ల

శభాష్ యాదన్న అంటూ చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్యను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ మునిసిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చైర్ పర్సన్లు గా ఎన్నుకోవడం పట్ల ప్రత్యేకంగా ఎమ్మెల్యే యాదయ్య గారిని ప్రత్యేకంగా అభినందించి మూడు మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాల యాదయ్య తెలిపారు



# చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా...

- కదం తొక్కిన కలం కార్మికులు
- సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన...




**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 17:.**
కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న,మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం
(సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు.
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్
(టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)
వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ
రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రెడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు,హైదరాబాద్ జిల్లా నాయకులు వి.రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్,
పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్,మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం

– నూతన చైర్‌పర్సన్ రోంటాల సువాసిని కి శుభాకాంక్షలు వెల్లువం...

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్, ఫిబ్రవరి 17:**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన రోంటాల సువాసిని కి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీసీ ఆజాది ఫెడరేషన్ హుజురాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్‌పర్సన్ రోంటాల సువాసిని ని పూలమాలలతో సత్కరించి, శాలువాతో సన్మానిస్తూ బీసీ నాయకులు అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసంతో గెలుపొందిన ఆమె నాయకత్వంలో హుజురాబాద్ పట్టణం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలోనే హుజురాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్ మాట్లాడుతూ, బీసీ వర్గాల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.కార్యక్రమంలో హుజురాబాద్ కాన్స్టిట్యూయెన్సీ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌఢ్, మండల అధ్యక్షులు నడిగోటి రమేష్, మమునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్తూరి జీవన్ కుమార్, జేఏసీ జిల్లా అధ్యక్షులు చిట్యాల భాను, ములుగు సతీష్, కందుకూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఈ సన్మాన కార్యక్రమం హుజురాబాద్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజా ఆశయాలను నెరవేర్చే దిశగా నూతన చైర్‌పర్సన్ కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

## మున్సిపల్ రాజకీయాల్లో సంచలనం...
### పార్టీలు మారినా చైర్మన్ గిరి దక్కని డాక్టర్ సురంజన్ ...

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 17...**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ రాజకీయాల్లో జరిగిన తాజా పరిణామాలు స్థానికంగా మాత్రమే కాకుండా జిల్లా స్థాయిలోనూ తీవ్ర చర్చకు దారితీశాయి. వైద్య వృత్తిలో మంచి పేరుప్రతిష్ఠలు సంపాదించుకున్న డాక్టర్ సురంజన్ రాజకీయాల్లోకి అడుగుపెట్టి తొలి ప్రయత్నంలోనే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని లక్ష్యంగా పెట్టుకోవడం, చివరి క్షణంలో ఆ అవకాశం చేజారిపోవడం రాజకీయంగా విశేషంగా మారింది.వైద్య వృత్తి నుంచి రాజకీయ రంగప్రవేశం డాక్టర్ సురంజన్ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ స్థానికంగా విశ్వాసం సంపాదించారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సేవలందించిన ఆయనకు మంచి సామాజిక మద్దతు ఉందని రాజకీయ వర్గాలు భావించాయి. ఈ నేపథ్యంలోనే ప్రజా సేవను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ వైపు మలుపు మొదటగా కాంగ్రెస్ పార్టీలో చేరి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. కాంగ్రెస్ తరఫున ప్రచారం నిర్వహిస్తూ పట్టణంలో మార్పు తీసుకురావాలని హామీ ఇచ్చారు. అయితే ఎన్నికల సమీకరణాలు మారుతుండటంతో, స్థానిక రాజకీయ పరిస్థితులను అంచనా వేసి చివరి దశలో బీఆర్ఎస్ పార్టీలోకి



మారడం కీలక మలుపుగా మారింది. బీఆర్ఎస్ మద్దతుతో జమ్మికుంట మున్సిపాలిటీ 16వ వార్డు నుంచి పోటీ చేసిన ఆయన గెలుపొందారు. ఈ విజయంతో చైర్మన్ పదవి తనకే దక్కుతుందనే ఆశలు బలపడ్డాయి. వార్డు స్థాయిలో ఆయనకు వచ్చిన మెజారిటీ, వ్యక్తిగత ఇమేజ్, పార్టీ మద్దతు---కలిపి ఆయనకు గట్టి ఆధారం అయ్యాయి. చైర్మన్ ఎన్నికలో అనూహ్య పరిణామాలు చైర్మన్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సారథ్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లలో మెజారిటీ స్వతంత్ర అభ్యర్థి ప్రశాంత్‌కు మద్దతు తెలపడం పరిస్థితిని పూర్తిగా తారుమారు చేసింది. పార్టీ లోపలి వ్యూహాత్మక నిర్ణయాలు, భవిష్యత్ రాజకీయ లెక్కలు, స్థానిక గ్రూప్ రాజకీయాలు--- కలిసి సురంజన్ ఆశలకు గండికొట్టినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆశలు ఆవిరైన క్షణం చైర్మన్ పీఠం దాదాపు ఖాయం అనుకున్న సమయంలో మద్దతు మారిపోవడం సురంజన్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. తొలి ప్రయత్నంలోనే పెద్ద లక్ష్యాన్ని సాధించాలని భావించిన ఆయనకు ఈ పరిణామం రాజకీయ పాఠంగా నిలిచింది. పార్టీ మార్పు ద్వారా పదవి దక్కుతుందనే అంచనాలు వాస్తవానికి దూరమయ్యాయి. స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చ ఈ ఘటనతో జమ్మికుంట రాజకీయాల్లో పార్టీ కంటే వ్యక్తిగత సమీకరణాలు, గ్రూప్ ప్రభావం ఎంత ముఖ్యమో మరోసారి రుజువైంది. కౌన్సిలర్ల మద్దతు ఎవరి వైపు ఉంటుందనే అంశం చివరి క్షణం వరకు స్పష్టంగా లేకపోవడం రాజకీయ అనిశ్చితిని బయటపెట్టింది. భవిష్యత్ దిశ డాక్టర్ సురంజన్‌కు ఇది రాజకీయ ప్రయాణంలో తొలి పరీక్షగా భావిస్తున్నారు. వైద్యుడిగా సంపాదించిన విశ్వాసాన్ని రాజకీయాల్లో నిలబెట్టుకుని, ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని ఆయన అనుచరులు అంటున్నారు. మరోవైపు, పార్టీ మార్పుల రాజకీయాలు ఎప్పుడూ అనుకున్న ఫలితాలు ఇవ్వవని ఈ సంఘటన స్పష్టంగా చూపించింది. జమ్మికుంట మున్సిపల్ రాజకీయాల్లో చోటుచేసుకున్న ఈ పరిణామం ఇకపై స్థానిక రాజకీయ వ్యూహాలను ప్రభావితం చేసే అవకాశముంది. పార్టీ కట్టుబాట్లు, నాయకత్వ నిర్ణయాలు, వ్యక్తిగత ఆశలు---ఈ మూడింటి మధ్య సమతుల్యతే విజయాన్ని నిర్ణయిస్తుందనే విషయం ఈ ఘటన మరోసారి గుర్తు చేసింది.

## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్72వ జన్మదిన వేడుకలను జరుపుకున్న

వెల్దుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ఫిబ్రవరి 17**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదిన సందర్భంగాం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు మిఠాయిలను తినిపించుకుంటూశు భాకాక్షలు తెలుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఎన్నో విధాలుగా నష్టపోతుంది అనే స్వభావంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టి టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావాలని ఎన్నో ఉద్యమాలు చేయడమే కాకుండా తాను అమర నిరాహార దీక్ష చేసినటువంటి తెలంగాణ యోధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తెలియజేశారు నేడు ఆయన జన్మ దిన సందర్భంగా అందరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగిందని ఆయన చేసినటువంటి 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారని తెలంగాణ రాష్ట్ర ప్రజలే తన శ్రేయస్సు అని తెలంగాణ రైతుల కోసం రైతుబంధు పథకంపై రైతులు పండించుకున్నటువంటి పంటకు పెట్టుబడిగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసి రైతులు ఎటువంటి అప్పుల వలన ఇబ్బందులు పడకుండా తాను ఎంతో తోడ్పాటుగా తాను కూడా ఒక రైతునే ఉద్దేశంతోనే సరి అయిన సమయాలలో రైతు బంధు పథకం ద్వారా రైతుల ఖాతాలో వేసినటువంటి ఆయన తెలంగాణ మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో ఎనలేని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓటు వేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే రైతు భరోసా ద్వారా రైతుల పంటకు పెట్టుబడి కి గత తెలంగాణ ప్రభుత్వం 4000 ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 6000 రైతు పండించుకున్నటువంటి పంటకు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి రైతుల ఖాతాలో వేయకపోవడం సిగ్గుచేటని బిఆర్ ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా గౌడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్ వేన్నవరం శ్రీనివాసరెడ్డి సొసైటీ డైరెక్టర్ రమేష్ చందర్ గుప్తా ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ గుప్తా వెల్దుర్తి మండల మాజీ సర్పంచులు ధర్మారం శంకర్ రెడ్డి ప్రస్తుత సర్పంచ్ లు ఏదులపల్లి చందన శ్రీనివాస్ ఆరెగూడెం సర్పంచ్ లావణ్య హనుమంత్ రెడ్డి మాజీ సర్పంచ్ పాల్వంచ శేఖర్ వెల్దుర్తి మండల పలు గ్రామాల సర్పంచ్లు పాల్గొన్నారు



## కేజీకేస్ ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్ష ...

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్ ఫిబ్రవరి 17........**
హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ వద్ద కేజీకేఎస్ (కేజీకేస్ ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్ష భారీ ఎత్తున సాగింది. కల్లు గీతా వృత్తిదారుల ఆత్మగౌరవం, జీవనోపాధి పరిరక్షణ, సంక్షేమ హక్కుల సాధన కోసం ఈ దీక్ష చేపట్టినట్లు సంఘ నాయకులు ప్రకటించారు.
తెల్లవారుజాము నుంచే రాష్ట్రం నలుమూలల నుంచి గీతా కార్మికులు, గౌడ సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకుని ఉద్యమానికి మద్దతు తెలిపారు.
కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ నిరాహార దీక్ష ప్రారంభమైంది. దీక్షా శిబిరం వద్ద గీతా వృత్తిదారుల సమస్యలను ప్రతిబింబించే ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించగా, "గీతా కార్మికులకు న్యాయం చేయాలి", "తాటి చెట్ల పరిరక్షణకు చట్టబద్ధ హామీ ఇవ్వాలి", "ప్రమాద బీమా అమలు చేయాలి" వంటి నినాదాలు మార్మోగాయి.
గౌరవ అతిథిగా హాజరైన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ దీక్షా శిబిరాన్ని సందర్శించి, దీక్షలో కూర్చున్న నాయకులకు పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ, గీతా వృత్తి తెలంగాణ సాంప్రదాయ వృత్తులలో ఒక ముఖ్యమైన వృత్తి అని పేర్కొన్నారు. ఈ వృత్తి ఆధారంగా వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, వారి సమస్యలను ప్రభుత్వం




అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. గీతా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ బలోపేతం చేయాలని, ప్రమాద మరణాలకు కనీసం 10 లక్షల రూపాయల పరిహారం కల్పించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ (గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ, గౌడల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పూదరి సంతోష్ కుమార్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ, గీతా వృత్తిదారులకు సబ్సిడీపై సామగ్రి, భద్రతా పరికరాలు, తాటి చెట్ల పెంపకానికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కోరారు.
బాలగొని బాలరాజ్ గౌడ్, ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, ఐలి వెంకన్న గౌడ్, దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్ సహా పలువురు గౌడ సంఘాల నాయకులు పాల్గొని, ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గీతా కార్మికులు ఎదుర్కొంటున్న ప్రమాదాలు, ఆదాయ లోటు, మధ్యవర్తుల ఆధిపత్యం వంటి సమస్యలను వివరించారు.
తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన కల్లు గీతా వృత్తిదారులు తమ అనుభవాలను పంచుకుంటూ, వృత్తిలో ఎదురవుతున్న ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాటి చెట్టు ఎక్కే సమయంలో భద్రతా పరికరాలు లేకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వారి కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బీమా, పింఛన్, పిల్లల విద్య కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
దీక్ష శాంతియుతంగా కొనసాగగా, నాయకులు తమ డిమాండ్ల సాధన వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించేందుకు సిద్ధమని హెచ్చరించారు. గీతా వృత్తిదారుల హక్కుల కోసం ఈ పోరాటం చారిత్రాత్మకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు.

# బిజెపి పార్టీని గెలిపించి మేయర్ పీఠాన్ని అప్పగించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 17**
నగరపాలక సంస్థలో అత్యధిక స్థానాల్లో బీజేపి పార్టీని గెలిపించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టిన నగర ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు. కరీంనగర్ లోని గోదాంగడ్డ ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విజయానికి కారణమైన నాయకులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పోటిచేసే అవకాశం కల్పించిన బీజేపి అధిష్టాన పెద్దలకు, రాష్ట్ర అధ్యక్షులు రాంచంధర్ రావు, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, మా గెలుపు కోసం కష్టపడి పనిచేసిన భారతీయ జనతా పార్టీ శ్రేణులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా మేయర్ గా ఎన్నికైన కొలగాని శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థ ఆద్వర్యంలో తప్పకుండా ప్రజల శ్రేయస్సుకోసం మంచి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. రాబోయే రోజుల్లో నగరపాలక సంస్థ ను ఒక ఆదర్శవంతమైన కార్పోరేషన్ గా మార్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను, రుణాన్ని తీర్చుతునే బాధ్యత మా పై



ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కరీంనగర్ కార్పోరేషన్ లో కమలం వికసించేలా ఓటు వేసి,మాకు అధికారం కట్టబెట్టిన ప్రజలకు మంచి చేసే బాధ్యత మాపై ఉందని,ప్రజలు మాకు మంచి జరిగిందని సంతృప్తి చెందేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. మేజారిటీ 30 స్థానాలు బీజేపి గెలిచినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవహారించిన తీరు చూస్తుంటే ప్రజలు అసహించుకునేలా ఉందని మండి పడ్డారు. గెలిచింది 14 స్థానాలకు నలుగురు మంత్రులు, ఎమ్మెల్యే లు కరీంనగర్ ప్రజలు ఇచ్చిన తీర్పును వక్రీకరించే ప్రయత్నం చేశారని మండి పడ్డారు. ప్రజా స్వామ్యంలో ప్రజల తీర్పును అపహాస్యం చేసే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం అన్నారు. ప్రజలంతా, భగవంతుడు మా పక్షాణ ఉన్నడు కాబట్టి కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలు ఫలించలేవని అన్నారు. 14 స్థానాలు గెలిచినా మేయర్ ఎందుకు కాకూడదని ఓ మంత్రి స్థాయి నాయకులు మాట్లాడటం చాలా సిగ్గు చేటన్నారు. మిగితా పార్టీల్లో గెలిచిన సభ్యలను ఎన్నో ప్రలోభాలకు గురి చేసి, భారతీయ జనతా పార్టీకి అడ్డుకట్ట వేసే ప్రయత్నం ప్రజలంతా చూశారని అన్నారు. చాలా మంది ప్రజలు కంటికి నిద్రలేకుండా, రెండు రోజుల పాటు బీజేపి ని అడ్డుకునే ప్రయత్నం చేయడం చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఎత్తుగడలు వేసినా వారి ప్రయత్నం విఫలం కావడం ప్రజల అభిష్టం మేరకే అని పేర్కొన్నారు. మా పై నమ్మకంతో మాటు ఓటు వేసిన ప్రజలకు నీతి న్యాయవంతమైన పాలనతో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తామని తెలిపారు. మేయర్ తో సహా మా పాలకవర్గం మొత్తం ప్రజల సేవలో ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ లో కొంత మంది కొత్త బిచ్చగాళ్ల పొద్దు ఎరగనట్టు వ్యవహారిస్తున్నారని, రాజేంధర్ రావు అనే కొత్త బిచ్చగాడు కరీంనగర్ లో ఉన్నాడని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే ఎన్ని రకాలుగా హెచ్చరించినా ఆయన బుద్ధి మారడం లేదని అన్నారు. రాజేంధర్ రావు ఏ నాడు ప్రజల మధ్యలో లేని నాయకుడు ప్రజలతో సంబంధాలు లేని వ్యక్తిఅని,కాంగ్రెస్ పార్టీ ని భూస్థాపితం చేసే చేష్టలు చేస్తున్నారని మండి పడ్డారు. రాజేంధర్ రావు నీకు దమ్ము ధైర్యం ఉంటే ఎలాంటి విచారణ అయినా చేస్కో అని సవాల్ విసిరారు. మతి భ్రమించి రాజేంధర్ రావు పిచ్చి వాగుడు వాగుతుండని ధ్వజమెత్తారు. ఎల్లప్పుడు ప్రజల మధ్య ఉండి,ప్రజలతో మమేకమై రాజకీయాలు చేసే వ్యక్తులం మేము అని, గత 5 పర్యాయాలు అధిక మేజార్టీ ఓట్లతో గెలిచిన వ్యక్తమని, నీతి నిజాతితో వ్యవహారించి మచ్చలేని నాయకులమని అన్నారు. మీ లాంటి నాయకున్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని ధ్వజమెత్తారు. నగరపాలక సంస్థ లో విజిలెన్స్ విచారణ జరిపించి చాలా రోజులౌతుందనీ, ఏమైంది అని ప్రశ్నించారు. మేయర్ పదవి ముగిసన వెంటనే కార్పోరేషన్ లో ఏమైనా తప్పులు జరిగితే విచారణ చేయాలని దరఖాస్తు ఇచ్చిన చరిత్రమాది అని వెల్లడించారు. తప్పులు జరిగిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ధైర్యంగా చెప్పిన వ్యక్తులమ్ మేమని అన్నారు. నీలాగా కాంట్రాక్టులు చేసి దొంగ బిల్లులు తీస్కోని కోట్లు సంపాదించిన చరిత్రమాది కాదన్నారు. నీ మాటలతో ప్రజల్లో నీ గౌరవం ఏంటో తెలుసుకో అని సూచించారు. ఇంకా 20 ఏళ్ళు అయినా నీకు ఓపిక ఉన్నన్ని రోజులు ఎలాంటి విచారణ అయినా కూడా చేస్కోమనీ ,మీకు భయపడేవాళ్ళం కాదని సవాల్ విసిరారు. చట్టాలను గౌరవించి నీతి నిజాయితీ గా పని చేసే వాళ్లమని,ప్రజల మంచి చెడు కష్ట సుఖాలు చూసే నాయకులమని తెలిపారు. నీలాగా టూరిస్టులా టూర్ కోసం పోయిన వారిలా వచ్చేవాళ్ళం కాదని మండి పడ్డారు. భారతీయ జనతా పార్టీ గెలుపును ప్రజలు పార్టీని ఆదరించిన తీరును జీర్ణించుకోలేక మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండి పడ్డారు. ఇలాంటి నాయకున్ని మల్లి అచ్చే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల వరకు ఇంచార్జ్ గా ఇలాగే కొనసాగించాలని,ఇలా కొనసాగిస్తే మాకు సహాకారం అందించిన వాళ్ళు అవుతారని ఎద్దేవ చేశారు. రాజేంధర్ రావు ను దయచేసి ఇక్కడే ఇంచార్జ్ గా ఉంచాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు. ఇలాంటి నాయకులు ఉంటేనే మా బీజేపి కి చాలా మంచిదన్నారు. బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థ ను మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలకు మాట ఇచ్చామని,ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపి పార్టీ కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఆవుల పవన్ చనిపోవడం బాధాకరం నివాళులు అర్పించిన కూరగాయల వ్యాపారులు......

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 17...**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో ఈరోజు విషాద ఛాయలు కమ్ముకున్నాయి. గత మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన ఆవుల పవన్‌కు జమ్మికుంట కూరగాయల మార్కెట్ వ్యాపారులు గంభీరంగా నివాళులు అర్పించారు. మార్కెట్ ప్రాంగణంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పుష్పాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు.
ఆవుల పవన్ హైదరాబాద్ నగరం నుండి ప్రతిరోజూ జమ్మికుంట కూరగాయల మార్కెట్‌కు తాజా కూరగాయలను సరఫరా చేస్తూ అనేక సంవత్సరాలుగా వ్యాపార సంబంధాలు కొనసాగించారు. ఆయన సమయపాలన, నాణ్యతకు ప్రాధాన్యం, మాట తప్పని స్వభావం కారణంగా మార్కెట్ వ్యాపారులందరిలో విశ్వాసాన్ని సంపాదించారు. చిన్నచిన్న వ్యాపారులు కూడా ఆయనపై ఆధారపడి తమ జీవనోపాధిని కొనసాగించేవారని వ్యాపారులు పేర్కొన్నారు.
వ్యాపారులు మాట్లాడుతూ, “పవన్ గారి మరణం మాకు



తీరని లోటు. ప్రతి ఉదయం ఆయన వాహనం మార్కెట్‌కు చేరితేనే మా పనులు ప్రారంభమయ్యేవి. సరుకుల విషయంలో ఎప్పుడూ రాజీ పడని ఆయన నిజాయితీ గల వ్యక్తి. ఇలాంటి మనిషిని కోల్పోవడం మా మార్కెట్‌కు మాత్రమే కాదు, మొత్తం వ్యాపార వర్గానికే నష్టం” అని భావోద్వేగంతో తెలిపారు.
మార్కెట్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, పవన్ గారు కేవలం సరఫరాదారుడే కాకుండా కుటుంబ సభ్యుడిలా మమేకమయ్యారని గుర్తుచేశారు. వ్యాపార లావాదేవీల్లో పారదర్శకత పాటిస్తూ, ఎప్పుడూ స్నేహపూర్వకంగా వ్యవహరించేవారని అన్నారు. కష్టకాలంలో కూడా మార్కెట్‌కు సరుకు అందించేందుకు ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపేవారని వివరించారు.
ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వారికి అవసరమైన సహాయం అందించేందుకు వ్యాపారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పవన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆయన సేవలను స్మరించుకున్నారు.
నివాళుల కార్యక్రమంలో టంగుటూరి రాజకుమార్, పిసర రాజు, ధనమేన రమేష్, స్వప్న, గౌరమ్మ, వెంకటేశ్వర్లు, ఉంచు రాజు, స్వరూప తదితరులు పాల్గొన్నారు. మార్కెట్‌లోని అనేక మంది వ్యాపారులు, కార్మికులు హాజరై తమ గౌరవాన్ని తెలిపారు.
ఆవుల పవన్ లాంటి కష్టపడే యువ వ్యాపారవేత్తను కోల్పోవడం జమ్మికుంట కూరగాయల మార్కెట్ చరిత్రలో ఒక విషాద ఘట్టంగా మిగిలిపోతుందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చేకూరాలని, వారి జీవితం మళ్లీ సవ్యంగా కొనసాగాలని కోరుకుంటూ కార్యక్రమం ముగిసింది.

## వార్డ్ అభివృద్ధితో పాటు ప్రజాసేవలో ఉంటా..

**- 13వ వార్డు పట్లూరి శివశేఖర్ ముదిరాజ్**





**భారతీయ వెలుగు సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
తనను ఆదరించి, ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు సేవకుడిలా పనిచేస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని జోగిపేట పట్టణ13వ వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన పట్లూరి శివశేఖర్ ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా అఃదోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని జోగిపేట 13వ వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన పట్లూరి శివశేఖర్ సోమవారం కౌన్సిలర్ గా అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం జోగిపేట పట్టణ ముదిరాజ్ సంఘ నాయకులు, సభ్యులతో పాటు వార్డు ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. ఆయనకు పూల మాలలు వేసి మిఠాయిలు తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరి సహకారంతో 13వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తూ జోగిపేట పట్టణంలో ఆదర్శంగా తీర్చి దిద్దుతానని అలాగే ప్రభుత్వపరంగా వచ్చే ప్రతి సంక్షేమ ఫలాలను అర్హులైన పేదలకు అందేలా కృషి చేస్తానన్నారు. ముదిరాజ్ బంధువులలో ఎవరికి కష్టమొచ్చిన..ఆపద వచ్చిన ఆదుకునేందుకు తానున్నానని భరోసా ఇచ్చారు.

## ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకూ అక్రెడిటేషన్లు ఇవ్వాలి

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు....**

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి 17:**
కంద్ర ప్రభుత్వ సంస్థలైన రిజిస్ట్రార్ ఆఫీస్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా (ఆర్ఎన్ఐ), ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫీస్ ఇండియా (పీఆర్జీఐ) రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న, మధ్య తరహా పత్రికలకు రాష్ట్ర ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న, మధ్య తరహా పత్రికలు పలు పరిపాలనా, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాల్గవ స్థంభమని, అలాంటి మీడియా సంస్థలలో పనిచేసే జర్నలిస్టులకు సరైన గుర్తింపు, రక్షణ, సంక్షేమం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని



తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం ఈసారి 44 వేలకుపైగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ, ఎంపానల్ అయిన కొన్ని పత్రికలు, టీవీ ఛానళ్లకే పరిమితం చేయడం సరైంది కాదన్నారు. ఎంపానల్మెంట్ ప్రక్రియను కేవలం ప్రభుత్వ ప్రకటనల (అడ్వర్టయిజ్‌మెంట్ల) జారీకి మాత్రమే పరిమితం చేయాలని, అక్రెడిటేషన్ విషయంలో మాత్రం ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలంలో ఎంపానల్మెంట్‌తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న పత్రికలకు వారి సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు జారీ చేసేవారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ విధానంలో మార్పులు రావడంతో అనేక మంది విలేకరులు గుర్తింపు కోల్పోయారని, ఇది మీడియా రంగానికి తీవ్ర నష్టం కలిగించిందని పేర్కొన్నారు.
చిన్న పత్రికలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే ముఖ్యమైన వేదికలని, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే వారధులని తెలిపారు. అలాంటి పత్రికలను విస్మరించడం వల్ల గ్రామీణ ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉందన్నారు.
అదేవిధంగా, ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను తక్షణమే ఎంపానల్ చేయాలని, వాటికి సంబంధించిన జర్నలిస్టులకు అర్హత ప్రమాణాల ఆధారంగా అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఇంకా జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు డిమాండ్లను మంత్రి ముందు ఉంచారు.
జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,
సమగ్ర ఆరోగ్య హెల్త్ కార్డులు ఇవ్వాలని,
జర్నలిస్టులకు ప్రత్యేక భీమా పథకం అమలు చేయాలని,
జర్నలిస్టుల గృహ నిర్మాణానికి భూకేటాయింపులు చేయాలని కోరారు.
ప్రింటింగ్ ప్రెస్‌ల స్థాపన కోసం కనీసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామమాత్ర ధరకు కేటాయించాలని, ప్రింటింగ్ యూనిట్ల ఏర్పాటుకు తక్కువ వడ్డీ రుణ సదుపాయం కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని, స్థానిక స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ అంశాలను సానుకూలంగా పరిశీలిస్తామని, సంబంధిత అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు.
మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కో–కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో–కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.
జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కూడా టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు స్పష్టం చేశారు.

## రణ్‌వీర్ అండ్ శ్రేయాస్ స్పోర్ట్స్ స్టూడియోలో ఘనంగా బెల్ట్ ప్రదానోత్సవం

**భారతీయ వెలుగు దిన పత్రిక మల్కాజిగిరి మండల ప్రతినిధి**



కౌకూర్‌లోని రణ్‌వీర్ అండ్ శ్రేయాస్ స్పోర్ట్స్ స్టూడియోలో విద్యార్థుల బెల్ట్ ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించబడింది. స్టూడియో వ్యవస్థాపకుడు మరియు ప్రధాన శిక్షకుడు గ్రాండ్ మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సాధనను ప్రతిభతో ప్రదర్శించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు పూమ్సే, కిక్స్, ప్రాథమిక టెక్నిక్స్ మరియు ఆత్మరక్షణ ప్రదర్శనలు ఇచ్చి తల్లిదండ్రులు మరియు అతిథులను ఆకట్టుకున్నారు.
మాస్టర్ స్రావణి పర్యవేక్షణలో శిక్షణ పొందిన విద్యార్థులు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు శారీరక దృఢత్వంతో మెరుగైన ప్రతిభ కనబరిచారు. ఎల్లో బెల్ట్ 1 విభాగంలో ఆర్య, ఆద్విక రాయ్ చౌదరి, ఆర్యా దీక్షిత్, అద్విక్ సింగ్ చౌహాన్ ఉత్తీర్ణత సాధించగా, ఎల్లో బెల్ట్ విభాగంలో వరుణ్, మణదీప్ మరియు శ్రీనిధి బెల్ట్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాదించారు. విజేతలకు గ్రాండ్ మాస్టర్ రమేష్ స్వయంగా బెల్టులు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ రమేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ, గౌరవ భావం, ధైర్యం మరియు ఆత్మరక్షణ నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి బెల్ట్ ఒక కొత్త బాధ్యతగా భావించి మరింత కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.
తమ పిల్లలు బెల్టులు అందుకోవడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, స్టూడియో అందిస్తున్న నాణ్యమైన శిక్షణను ప్రశంసించారు. ఈ బెల్ట్ ప్రదానోత్సవం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలనే లక్ష్యాన్ని బలపరిచింది.

## చిట్టిబాబు వైస్ చైర్మన్ -ఎంపిక...ముదిరాజ్ జాతికే గౌరవం

**-సేవ దృక్పథం కలిగిన వ్యక్తి**
**-హర్షిస్తున్న జనం..అభినందనల వెల్లువ**

**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
20 వార్డులతో మమేకమై ఉంది సంగారెడ్డి జిల్లా అందోలు–జోగిపేట పురపాలక సంఘం. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో జోగిపేట పట్టణంలోని 15వ వార్డు నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించాడు ఆకుల సత్యనారాయణ ముదిరాజ్ (చిట్టిబాబు). అయితే 16వ తేదీన ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారోత్సవం జరిగిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికల్లో వైస్ చైర్మన్ గా చిట్టిబాబును ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఆయన అధికారికంగా ప్రమాణ శ్రీకారం చేశారు. ఓ ముదిరాజ్ ముద్దుబిడ్డకు ఈ పదవి లభించడం



ముదిరాజ్ జాతికే గౌరవమని ముదిరాజులు సంబరపడుతున్నారు. ఓ బడిపంతులు ఇంట్లో జన్మించిన చిట్టిబాబు పై చదువులు చదువుతున్న సమయంలోనే రాజకీయాల వైపు మొగ్గు చూపారు. అంతే తెలుగుదేశం పార్టీలో చేరి వార్డు సభ్యునిగా, ఎంపీటీసీగా వరుసగా గెలుపొందుతూ వచ్చాడు. అనంతరం కాంగ్రెస్



పార్టీలో చేరి కౌన్సిలర్ గా కూడా గెలుపొందారు. వార్డు అభివృద్ధితో పాటు పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చూడడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, తోచినకాడికి సహాయం అందించడం, ప్రజా సమస్యల పరిష్కారం, ముఖ్యంగా ప్రజాసేవే తన నైజాం అనిపించుకున్నాడు చిట్టిబాబు. ఇవన్నీ గుర్తించిన పార్టీ అధినాయకులు, మంత్రి దామోదర్ రాజనర్సింహ అతనికి గౌరవమైన మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని అప్పజెప్పడం అందర్నీ ఆనందింపజేసింది. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ముదిరాజులకు న్యాయం జరిగేలా తను జాతి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే తనను నమ్ముకొని ఆశీర్వదించిన ప్రజలకు..తనపై విశ్వాసంతో వైస్ చైర్మన్ పదవికి ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన శ్రమకు ఫలితం లభించినట్టుగా సంతోషంగా ఉందఅంటూ ఒకవైపు ప్రజాసేవ మరోవైపు పార్టీ బలోపేతంతో పాటు పట్టణ అభివృద్ధికి మంత్రి దామోదర్ రాజనర్సింహ, సహచర చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ ప్రజల సహకారంతో కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఎల్లప్పుడూ పార్టీలకతీతంగా పట్టణ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవకై ముందుంటానని భరోసా ఇచ్చారు.

# జిల్గుల గ్రామంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన బిర్ఎస్ పార్టీ కార్యకర్తలు

**ఉపసర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన వేడుకలు**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 భారతీయ వెలుగు**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మాజీ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు వేడుకల సందర్భంగా టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నిరంతరం కృషిచేసి ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన గొప్ప నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని కొనియాడారు. రైతు సంక్షేమం పేదల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఆయన చూపిన రాష్ట్ర అభివృద్ధి కి బాటలు వేసిందన్నారు. తెలంగాణ గర్వకారణమైన నాయకుడి ఆశయాలను కొనసాగించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర సాధన ఉద్యమం నుంచి పాలన వరకు ప్రతి దిశలో ఆయన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది ఆయన లేకపోతే తెలంగాణ రాష్ట్రం సాధ్యమే కాదని తెలంగాణ ప్రజలకు నీళ్లు నిధులు నియమకాల్లో న్యాయం అందించిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. అలాగే రైతుబంధు మిషన్ భగీరథ ఆరోగ్యశ్రీ విస్తరణ గురుకుల పాఠశాలల స్థాపన వంటి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్లిన నాయకుడిగా కెసిఆర్ ఎప్పటికీ మా మదిలో గుర్తుండిపోతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల ప్రదీప్ గౌడ్, పెద్ది తిరుపతిరెడ్డి,ఆరెపల్లి రాజయ్య, పోతు లింగారెడ్డి, దొంతి కృష్ణారెడ్డి , తంగేళ్లపల్లి జంపయ్య, తంగళ్ళపల్లి శ్రీనివాస్, కుక్కల చంద్రయ్య, కుక్కల రాజు, రేగూరి రమణారెడ్డి, రావుల రాములు, రావుల రాకేష్,గూటం రమణారెడ్డి, కత్తుల లింగారావు, ఇనకొండ శామాల్ రెడ్డి, పెద్ది జనార్దన్ రెడ్డి, కుక్కల రాజు, రావుల అజయ్, వేముల గణేష్, ఆరేపల్లి రమేష్, పదో వార్డు మెంబర్ ఆరేపల్లి శ్రీనివాస్, తంగళ్ళపల్లి అజయ్, తంగేళ్లపల్లి శ్రీకాంత్, ఆరేపల్లి ఆనంద్, కుక్కల తిరుపతి, ఎండి జహీర్ ఖాన్, సొనబోయిన కొమురయ్య, తంగేళ్ల పెల్లి భాస్కర్, రావుల రాజయ్య గౌడ్, కోడూరి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి సందర్భంగా సేవాలాల్ స్ఫూర్తితో భవాని నగర్ ప్రాథమిక పాఠశాలలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ

**గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు. గుగులోతు కిషన్ నాయక్**





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 17;**

మహబూబాబాద్ పట్టణంలోని భవానినగర్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గూగులోత్ కిషన్ నాయక్ సారథ్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ మాట్లాడుతూ బంజారాల దైవం శ్రీ సేవాలాల్ మహారాజు. వారు బంజారాలను ఒకే తాటిపై తీసుకువచ్చి సన్మార్గ మార్గంలో నడిపించిన గొప్ప త్యాగశీలి. ఆకలితో ఉన్న వాళ్లకు ఆదుకోవాలని, దాహంతో ఉన్నవాళ్ళకు దాహం తీర్చాలని, దారి తెలియకుండా ఉన్న వాళ్లకు సక్రమ మార్గంలో ప్రయాణించేలా సేవలందించాలని సత్యమును ఎప్పుడూ పలకాలని, అబద్ధాలాడరాదని అహింసా మార్గంలో పయనించాలని నీతి, నిజాయితీ నిబద్ధత ఉండాలని యావత్ బంజారా జాతికి సందేశం ఇచ్చిన గొప్ప తాత్వికవేత్త సేవాలాల్ మహారాజ్. సేవాలాల్ జయంతులు చేసిన మాత్రాన వారి ఆశయాలు ప్రజల్లో తీసుకెళ్లడం సరిపోదు. వారు ఏ మార్గంలో పయనించాలని చెప్పారు. ఆ మార్గంలో పయనించి బంజారా విముక్తి కోసం,వారి హక్కుల కోసం వారి పక్షాన ఉండి ఆదుకోవాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ హెచ్ఎం సిరి నాయక్, గిరిజన హక్కుల సంగం రాష్ట్ర కోకన్వీనర్ భూక్య శ్రీనివాస్,వార్డు కౌన్సిలర్ బోడ రవికుమార్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి,ఉపాధ్యాయ బృందం కవిత, శోభారాణి చంద్రం,కవిత, మాజీ కౌన్సిలర్ భూక్య లక్ష్మి, లకావత్ పద్మ, సిఆర్పి ఉప్పలయ్య, గూగులోత్ దేవి,రిటైర్డ్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కిషన్ నాయక్ విద్యార్థులందరికీ నోటుబుక్కులు, పెన్నులు,బిస్కెట్స్, చాక్లెట్స్ పంపిణీ చేశారు.

# అక్రమ సంబంధం పెట్టుకొని, పెండ్లికి నిరాకరించిందని మహిళను చంపుటకు ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు:

**మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 17**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన ఒక మహిళ తన భర్తతో మనస్పర్థల వలన తన ఇద్దరు కొడుకులను హాస్టల్ లో ఉంచి చదివించుకుంటూ మహబూబాబాద్ లోని ప్రగతి నగర్ కాలనీ లో ఉంటూ, వైస్సార్ జంక్షన్ లో కుంట అంజయ్య షాపు ముందు కూరగాయల బండి పెట్టుకొని జీవిస్తుండగా, ఆ క్రమంలో కుంట అంజయ్య సదరు మహిళతో సాన్నిహిత్యం పెంచుకొని, తనని పెండ్లి చేసుకొమ్మని వేధిస్తుండగా, సదరు మహిళ తనకు ఆల్రెడీ వివాహం అయి భర్త ఉన్నాడని, పెండ్లికి నిరాకరించడంతో కుంట అంజయ్య తనను పెండ్లి చేసుకోవాలని లేకపోతె సదరు మహిళను చంపుతానని బెదిరిస్తుండగా, ఆ మహిళ తన కూరగాయల వ్యాపారం మానేసి రెండు నెలల క్రితం హైదరాబాద్ కు వెళ్లినది. 12 రోజుల క్రితం మేడారం వెళ్ళుటకు మహబూబాబాద్ కు వచ్చి తన తల్లిగారి ఇంటి వద్ద ఒంటరిగా ఉండగా, కుంట అంజయ్య అట్టి విషయం తెలుసుకొని, పెట్రోల్ తీసుకొని ఆ మహిళ దగ్గరకు వెళ్లి, తనను పెండ్లికి నిరాకరించిందని తనతో తీసుకు వచ్చిన పెట్రోల్ ను ఆ మహిళపై పోసి చంపుటకు ప్రయత్నించగా, ఆ క్రమంలో సదరు మహిళ, కుంట అంజయ్య శరీరం కాలిపోవడంతో చుట్టుపక్కల వాళ్లు అది చూసి వారిని గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది. సదరు మహిళ తల్లి ఇచ్చిన దరఖాస్తు పైన కేసు నమోదు చేయనైనదని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు

# పలు కుటుంబాలను పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

**ఇరు కుటుంబాలకు 4500 ఆర్థిక సహాయం,1 క్వింటా బియ్యం అందజేత**

**సమ్మిగౌడ్ సేవలు అభినందనీయం - పీసీసీ సభ్యులు దస్రు నాయక్**

**యువత కు ఆదర్శం సమ్మిగౌడ్ - సర్పంచ్ సూరయ్య**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 17**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికిలి చెందిన యూత్ సభ్యులు జినుకల శ్రవణ్ తాత జినుకుల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన నడిగడ్డ వెంకటయ్య గుండెపోటుతో మరణించగా ఇరు కుటుంబాలను మంగళవారం గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం జినుకుల సోమయ్య కుటుంబానికి రూ.2500 ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యం, అదేవిధంగా వెంకటయ్య కుటుంబానికి రూ.2000 ఆర్థిక సహాయం తో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దసరా నాయక్ మాట్లాడుతూ... మా గ్రామంలో ఏ కుటుంబం ఆపదలో ఉన్న విషయం తెలియజేయగానే వెంటనే స్పందించి వారికి ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నందుకు సమ్మయ్య గౌడ్ కి మా తరపున మా గ్రామం తరపున వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇలాంటి వ్యక్తి ప్రజలకు అందుబాటులో ఉండి తాను చేస్తున్న సేవలు మరువలేనివని అభినందించారు.. ఈ కార్యక్రమంలోలి గ్రామ సర్పంచ్ ఎదరబోయిన సూరయ్య,కొండపల్లి రాకేష్ రెడ్డి, యాకాంబరం,పుట్ట ప్రభాకర్ గౌడ్,చీకటి ప్రశాంత్ గౌడ్,మహేష్, సురేష్,రాజేష్,శ్రావణ్, వెంకన్న,యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ . జగద్గిరిగుట్ట లో "ఘనంగా తెలంగాణ రాష్ట్ర సాధకులు కె సి ఆర్ జన్మదిన వేడుకలు.



**భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 18**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లార్జ్ బస్టాప్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా జరుగగా ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ జగన్ కేక్ ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో, డివిజన్ అధ్యక్షులు, రుద్ర అశోక్ మాజీ అధ్యక్షులు, మల్లేష్ గౌడ్. బొగ్గుల సురేష్. మల్లారెడ్డి. నాయకులు. కొలుకుల జైహింద్. వేణు యాదవ్. పాపయ్య గౌడ్. విట్టల్ ముదిరాజ్. గిరి. నాగరాజు. మహేందర్ రెడ్డి. సాజిత్. మనోజ్ బసవేశ్వర్ గణేష్. సంపత్ రెడ్డి. సునీల్ రెడ్డి. రాయి విగ్నేష్. భోగ రాజేష్. మహేష్ . మనోజ్ ప్రభాకర్. రామరాజు. కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నక్కలపల్లిలో ఉత్సాహంగా సాగిన గ్రామ సభ: అభివృద్ధి దిశగా అడుగులు!






**భారతీయ వెలుగు న్యూస్,ఫిబ్రవరి 17 మొయినాబాద్ మండలం**

మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు.

**ముఖ్య అతిథులు మరియు అధికారులు:**

ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల సందేహాలను నివృత్తి చేశారు:

పాలకవర్గం: ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు స్వాతి, అశ్విని, స్రవంతి, తేజశ్రీ, రవీందర్, జీవన్ కుమార్.

అధికార యంత్రాంగం: పంచాయతీ కార్యదర్శి యాదగిరి, జిపిఓ గణేష్, ఏఈఓ కుమార్, లైన్ మెన్ మల్లేష్.

విద్య ఉ వైద్యం: పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ, అంగన్వాడీ టీచర్ కాంతమ్మ, ఆశ వర్కర్ యాదమ్మ.

ఇతర సిబ్బంది: విబికె శిరీష, విఆర్ఎ వెంకటయ్య.

గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామస్తుల అందరి సహకారంతో నక్కలపల్లి ని ఆదర్శ గ్రామం తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం మరియు వీధి దీపాల వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా వివిధ పథకాల అమలు తీరును అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ గ్రామాభివృద్ధికి సలహాలు, సూచనలు అందజేశారు.

# న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లఘు చిత్రాల నిర్మాణ పోటీలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 17**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కళాశాలల విద్యార్థులకు లకు లఘు చిత్రాల నిర్మాణము రీల్స్ తయారీ పై పోటీలు నిర్వహిస్తున్నట్లు సీనియర్ న్యాయవాది వై చెన్న మల్లారెడ్డి తెలిపారు. మంగళవారం న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బయ్యారం మండలం నామాలపాడు లో ని ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాల ఉ జూనియర్ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణతో పాటు న్యాయవాది విద్యార్థులకు వివిధ చట్టాలను గురించి వివరించారు. జాతీయ న్యాయ సేవా సంస్థ తలపెట్టిన లఘు చిత్రాల నిర్మాణం పోటీలో గెలుపొందిన వారికి పదివేల రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన వారికి 5000 రూపాయల బహుమతి ప్రధానం జరుగుతుందని ఆయన తెలిపారు. కాబట్టి ఆసక్తి ఉన్న కళాశాల విద్యార్థులు జిల్లా కోర్టు ప్రాంగణంలోని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్, సోషల్ టీచర్ ఓం ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదిన వేడుకలు ..





**మేడ్చల్ మల్కాజిగిరి, 17 ఫిబ్రవరి భారతీయ వెలుగు న్యూస్**

తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవరం మల్కాజ్గిరిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పరశురాం రెడ్డి, వెంకన్న , నర్సింగ్ రావు, ముర్గేష్, రాము యాదవ్, చిన్న యాదవ్, సైదులు, ఖలీల్, పి. శ్రీనివాస్, సతీష్, సుధాకర్, కోటేష్, శ్రీకాంత్, జనార్దన్, నవీన్, కుమార్, ఉపేందర్, రాములు, నక్క శ్రీకాంత్, సూరి, మల్లేష్, నర్సింగ్, బాబు, వేణు యాదవ్, రజని గౌడ్, లంబూ సాయి, సాయి, కోటేశ్వర, విక్రమ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పిట్ల శ్రీనివాస్, లింగమన, జ్ఞానేశ్వర్, ప్రదీప్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ఇబ్రహీం, అనిల్ గౌడ్, రాజ్ కుమార్ తదితరులు మరియు బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఏవో రాజ్ కుమార్

**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 భారతీయ వెలుగు**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆఫీసులో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో మండల రైతు వేదికలో ఏవో రాజ్ కుమార్ చేతుల మీదుగా రైతు రక్షణ సమితి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమం పరిరక్షణ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ క్యాలెండర్ను రూపొందించినట్లు ప్రతి నెల వ్యవసాయానికి సంబంధించిన ముఖ్య సూచనలను పంటల సాగు విధానాలు ఎరువులు వినియోగం నీటి నిర్వహణ వంటి అంశాలను క్యాలెండర్లో పొందుపరిచినట్లు భాస్కర్ వివరించారు. రైతులు ఈ క్యాలెండర్ను వినియోగించి ఆధునిక వ్యవసాయ పద్ధతులనుఅవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు రక్షణ సమితి రైతుల హక్కుల సాధనలో ఎల్లప్పుడూ ముందుంటుందని అదేవిధంగా రైతులకు సకాలంలో యూరియా అందించాలని ఈ సందర్భంగా కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతుల ఐక్యతే శక్తి అని అందరూ సంఘటితంగా ఉండాలని కోరారు. మండల ఏవో రాజ్ కుమార్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి రైతుల పక్షాన నిలబడి ముందు వరుసలో ఉండి రైతుల పట్ల కృషి చేస్తున్న హింగే భాస్కర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఏ ఈ ఓ పున్నం చందర్, రైతులు నాగరాజు, అల్లి కుమార స్వామి, సమ్మయ్య, సదానందం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131